


నేటి దినపత్రిక **సూర్య** ఉత్తరాంధ్ర

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం విజయనగరం శ్రీకాకుళం

శుక్రవారం 28-2-2025 పేజీలు 14




# జనసంద్రాన్ని తలపించిన 'తీరం'

### కోస్టల్ ఏరియా ప్రాంతం నుంచి భీమిలి తీరం వరకూ జనంతో కిట కిట

### కిక్కిరిసిపోయిన ఆర్కే బీచ్

( మెజర్ న్యూస్ -విశాఖపట్నం)

మహా శివరాత్రి పురస్కరించుకొని తీర ప్రాంతం జనసంద్రాన్ని తలపించింది. కోస్టల్ ఏరియా ప్రాంతం నుంచి భీమిలి సముద్ర తీరం వరకు జనంతో నిండిపోయింది. మరోపక్క విశాఖ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున్న ప్రజలు విచ్చేసి ఆర్కే బీచ్ లో సముద్ర స్నానాలు గురువారం ఉదయం ఆచరించారు. దీంతో బీచ్ ప్రాంతం కిక్కిరిసిపోయింది. పోలీసులు, గజ ఈతగాళ్లు బీచ్ వద్ద పహారా కాశారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో పకడ్బందీగా సిబ్బంది ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీస్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసారు. జయింట్ వీల్ తో పాటు భారీ లైట్ సెట్టింగ్ ల మధ్య బీచ్ ప్రాంతం అంతా కలకలలాడింది. భారీ సంఖ్యలో పర్యాటకులు ప్రజలు పుణ్య స్థానాలు ఆచరించారు.

మరిన్ని చిత్రాలు 2లో





### ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల..

# పోలింగ్ ప్రశాంతం

- విశాఖపట్నం జిల్లాలో 87.34 శాతం, ఉత్తరాంధ్రలో 92.40 శాతం ఓటింగ్ నమోదు
- ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించిన రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- జిల్లాలో పోలింగ్ సరళి, ఇతర పరిస్థితులను సమీక్షించిన ఎన్నికల పరిశీలకులు ఎం.ఎం. నాయక్



విశాఖపట్టణం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా ముగిసింది. గురువారం ఉదయం 8.00 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4.00 గంటల వరకు జరిగింది. ఉదయం నుంచే అన్ని పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా యంత్రాంగం అన్ని కేంద్రాల వద్దా పటిష్ట ఏర్పాట్లు చేసింది. విశాఖపట్టణం జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాల పరిధిలో 5,529 ఓటర్లు ఉండగా సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 4,829 మంది వారి హక్కును వినియోగించుకున్నారు. ప్రశాంత వాతావరణంలో 87.34 శాతం ఓటింగ్ జరిగింది. ఇదిలా ఉండగా ఉత్తరాంధ్ర పరిధిలోని ఆరు జిల్లాల్లో 22,493 మంది ఓటర్లు ఉండగా 20,783 మంది ఓటేశారు. సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి 92.40 శాతం పోలింగ్ నమోదయ్యింది.

ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు, విశాఖపట్టణం జిల్లాలో జరిగే ఓటింగ్ సరళిని జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పర్యవేక్షించారు. అలాగే డాబాగార్డెన్స్ పరిధిలోని ప్రేమ హైస్కూల్, ఏయూ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. సహాయక రిటర్నింగ్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ ఎప్పటికప్పుడు పోలింగ్ శాతం వివరాలను సేకరించి రిటర్నింగ్ అధికారికి నివేదించారు.

**జిల్లాలోని పరిస్థితిని సమీక్షించిన ఎన్నికల పరిశీలకులు ఎం.ఎం. నాయక్**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను, ఇతర పరిస్థితులను పరిశీలకులు ఎం.ఎం. నాయక్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ తో కలిసి ఏయూ ప్రాథమిక పాఠశాల పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరిస్థితులను గమనించారు. పోలింగ్ సరళిని పరిశీలించారు. అప్రమత్తంగా ఉంటూ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూంకు చేరుకొని జిల్లా, ఉత్తరాంధ్ర పరిధిలోని ఇతర జిల్లాల్లో జరుగుతున్న పోలింగ్ తీరును పర్యవేక్షించారు. రిటర్నింగ్, సహాయక అధికారులకు, ఆయా జిల్లాలో పరిధిలోని ఏఆర్వోలకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

**ఉత్తరాంధ్ర పరిధిలో 92.40 శాతం... విశాఖ జిల్లాలో 87.34 శాతం**

ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల పరిధిలో మొత్తం 22,493 మంది ఓటర్లు ఉండగా 20,783 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 92.40 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా 5,529 ఓటర్లు కలిగిన విశాఖపట్టణం జిల్లాలో 4,829 మంది వారి హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి 87.34 శాతం ఓటింగ్ నమోదైంది. విజయనగరం జిల్లాలో 5,223 మంది ఓటర్లు ఉండగా 4,912 మంది ఓటేశారు. 94.05 శాతం పోలింగ్ నమోదయ్యింది. పార్వతీపురం జిల్లాలో 93.74 శాతం పోలింగ్ నమోదవ్వగా 2,333 ఓటర్లకు గాను 2,187 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 2,885 ఓట్లు ఉండగా 2,776 పోలయ్యాయి. 96.22 శాతం పోలింగ్ జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,488 మందికి గాను 1,310 మంది వారి హక్కును వినియోగించుకున్నారు. 88.04 శాతం పోలింగ్ నమోదైంది. శ్రీకాకుళం జిల్లాలో 5,035 మంది ఓటర్లు ఉండగా 4,769 మంది ఓటేయ్యగా 94.72 శాతం పోలింగ్ నమోదయ్యింది.

**ఎన్నిక సజావుగా జరిగేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశాం : రిటర్నింగ్ అధికారి**

ఉత్తరాంధ్రలోని విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం,

..మిగతా 2లో









## మార్చి 15 నాటికి జిజిహెచ్‌కు ఆధునిక పరికరాలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

వివరాలు-2లో



## ప్రశాంత వాతావరణంలో పోలింగ్

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

2 లో



## శ్రద్ధగా చదవి ఉత్తీర్ణత సాధించాలి

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

2 లో



## బెల్ట్ షాపుల్లో మద్యం జోరు

ఎన్నికల నియమావళి పాటించని మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు

చోద్యం చూస్తున్న ఎక్సేంజ్ అధికారులు

వార్త-2లో

### శ్రీ కనక మహాలక్ష్మి జాతరకు

# పటిష్టమైన బందోబస్తు

### - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



చీపురపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :

విజయనగరం జిల్లా చీపురుపల్లి పట్టణంలో వున్న శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర వచ్చే నెల 2,3,4 తేదీల్లో జరగనున్న సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఏర్పాటు చేస్తున్న బందోబస్తు, భద్రత ఏర్పాట్లను విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం క్షేత్ర స్థాయిలో

..మిగతా 2లో



## అధికారులూ.... ఈ ఆక్రమణలు కనిపించలేదా..

- ఆక్రమణల తొలగింపులో రెవెన్యూ ఓవర్ యాక్షన్.
- నిరుపేదల ఇళ్ల కూల్చివేత పై మండిపాటు
- దర్జాగా ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు
- చక్రం తిప్పుతున్న రెవెన్యూ ఉద్యోగి
- నిరాశ్రయులై రోడ్డున పడ్డ నిరుపేదలు.

- వార్త 3లో..

### పార్వతీపురం -అలమండ ఒరిస్సా రహదారి

# రోడ్డంతా గోతులుమయం

### రోడ్డుపై ప్రయాణంతో భయాందోళన చెందుతున్న వాహనదారులు

### అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వమైనా మరమ్మత్తులుపై దృష్టి సారించాలి







పార్వతీపురం , ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :

పార్వ తీపురం, జిల్లాకు చెందిన పార్వతీపురం గోలీలు జంక్షన్ -అలమండ ఆంధ్ర బోర్డర్ మధ్య గల రహదారిపై ప్రయాణ మంటేనే నకరాన్ని తలపిస్తుందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఆంధ్ర, ఒరిస్సా మండలాలకు కలుపుతూ వయా దుగ్గేరు మీదుగా పార్వతీపురం రూరల్ ఏరియా అంతా రహదారిపై ప్రయాణంచేయాలి. ఈ రోడ్డు నకరాన్ని తలపిస్తుందని ప్రయాణికులు ఆవేదన చెబుతున్నారు. ఆర్ %డ%బి శాఖ ఆధ్వర్యంలో గల ఈ రహదారి మొత్తం గోతులు మయం గా తయారైంది. పార్వతీపురం నుండి ఒరిస్సా మరియు మండల %దీశ్రీఖఎెవతీతీఎ% గ్రామాలకు నిత్యం ఈ రహదారి పై పట్టణ కేంద్రానికి వెళ్ళవలసి ఉంది. ఈ రోడ్డులో ఒడిడోడుకుల ప్రయాణంచేస్తున్నారు. గతం కొన్ని ప్రమాదాలు జరిగాయి. పార్వతీపురం కు వెళ్లే రోడ్డు వరకు అంతా ప్రయాణానికి పనికిరాని విధంగా శిధిలమై పోయింది. అడుగుకొక గొయ్యితో వాహన చోదకులు అనునిత్యం నరకాన్ని అనుభవిస్తున్నారు. ఈ రోడ్డుపైప్రయాణం చేయడం కంటే నరకానికి వెళ్లి రావడమే నయమని వాహన చోదకులు అంటున్నారు. రోడ్డుంతా పూర్తిగా శిధిలమై పోయి పెద్ద పెద్ద గోతులుగా తయారై అడుగు తీసి అడుగు వేయలేని విధంగా తయారైంది. రోడ్డు పూర్తిగా శిధిలమై పోయినా అధికారులకు కని పించకపోవడం విచారకరమని ప్రయాణికుల ివిమర్శిస్తున్నారు. అయితే గత వై సి పి ప్రభుత్వంలో

..మిగతా 2లో

## మార్చి 15 నాటికి జిజిహెచ్‌కు ఆధునిక పరికరాలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 27 , మేజర్ న్యూస్ :

జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్)కి మార్చి 15 లోపల ఆధునిక పరికరాలను అందించడం ద్వారా అదనపు సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా జిజిహెచ్ కు రూ.కోటితో అత్యాధునిక పరికరాలను అందించేందుకు కొవ్వాడ ఎన్‌పిసిఐఎల్ (న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్) ఇటీవలే జిల్లా కలెక్టర్‌తో ఎంఓయు కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నిధులతో జిజిహెచ్‌లోని ఆపరేషన్ థియేటర్, న్యూరాలజీ, యూరాలజి, బయో కెమిస్ట్రీ, అనస్థీషియా, ఇఎన్‌టి, జనరల్ సర్జరీ తదితర విభాగాలకు వివిధ పరికరాలను సమకూర్చనున్నారు. ఈ నిధుల వినియోగంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బుధవారం తమ ఛాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పరికరాల కొనుగోలుకు వారం రోజుల్లోగా టెండర్లను పిలవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ పి.బాలాజీ, జిజిహెచ్ సూరింటిండెంట్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, ఏపిఎంఎస్ఐడిసి ఈఈ శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం,ఫిబ్రవరి,27, మేజర్ న్యూస్:

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గం పోలింగ్ జరుగుతోందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. గురువారం ఎన్టీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల పోలింగును జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. ఓటర్లుతో మాట్లాడి ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు డివిజన్ ల్లో ఆర్డీఓలు నోడల్ అధికారలుగా ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 31 పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి సమస్య లేకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరుగుతోందన్నారు. మూడు డివిజన్ కేంద్రాల్లో పోలింగు మెటీరియల్ 26వ తేదీన పంపిణీ చేయడమైనదని, పోలింగ్ పూర్తి అయిన తర్వాత పోలింగ్ మెటీరియల్ ఎక్కడైతే తీసుకున్నారో అక్కడే బ్యాలెట్ బాక్స్ లు తిరిగి అందజేయాలని చెప్పారు. అనంతరం శ్రీకాకుళం నుండి పోలింగు బాక్సులను విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ బ్లాక్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంకు తరలిస్తామన్నారు. పోలింగు కు ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల అర్హులైన ఉపాధ్యాయులు వచ్చి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. జిల్లా యంత్రాంగం తరఫున కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడమైనదన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, టాయిలెట్లు, తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఇప్పటి వరకు ఎలాంటి సమస్యలు రాలేదని, ఒక వేళ వస్తే మూడు డివిజన్లలో ఆర్డీఓ లు ఉన్నారని ఆర్డీఓ లు చూస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**

అంతకు ముందు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఎన్టీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యలు గూర్చి పోలింగ్ సిబ్బందిని అడుగగా ఏ విధమైన సమస్యలు లైవని పోలింగు సిబ్బంది జెసికి తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లి పోలింగ్ జరుగుతున్న సరళిని ఆయన పరిశీలించారు.

## శ్రద్ధగా చదవి ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



పార్వతీపురం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :



పదవ తరగతి పరీక్షల్లో శ్రద్ధగా చదివి విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆకాంక్షించారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉత్తీర్ణత సాధించాలన్న తపన, పట్టుదలతో చదవాలని సూచించారు. ఇక్కడ విద్యార్థులందరూ బాగా చదువుతున్నారని వెరీ గుడ్ అని విద్యార్థులను ప్రసంశించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. అక్కడి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి, కరచాలనం చేసి నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల వసతి గృహం మరమ్మతులు చేపట్టిన తదుపరి అందుతున్న వసతుల పరిశీలనకు వచ్చినట్లు చెప్పారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. బంగారు భవితకు పదోతరగతి, ఇంటర్ మీడియట్ కీలక మలుపునిస్తుందని, కావున ఏకాగ్రతతో చదువే ధ్యాసగా శ్రమించాలని పేర్కొన్నారు.పాఠ్యాంశాల్లో ఉన్న అనుమానాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదవాలంటే ఆరోగ్యంగా ఉండాలని, అనీమియా పరీక్షలు చేయించుకొని, హిమోగ్లోబిన్ 11 శాతం కంటే తక్కువ లేకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భవిత కార్డుల్లో విద్యార్థుల ఆరోగ్య వివరాలను నమోదుచేయాలని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధ్యాపకులను ఆదేశించారు. ఈ పర్యటనలో వసతి గృహం అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డంతా గోతులుమయం



(మొదటి పేజీ నుంచి)

ఆంధ్ర బోర్డర్ నుంచి పార్వతీపురం గోళీలు జంక్షన్ వరకు రహదారి విస్తరణ కు నిధులు మంజూరై నిర్మాణ పనులు గుత్తే దారు మారమ్మతులు, నిర్మాణ పనులు చేపట్టారు. గత ప్రభుత్వం బిల్లులు సకాలంలో అందించక పోవడంతో రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేశారని సమాచారం. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం లో చాలా రోడ్లకు నిధులు, బిల్లులు మంజూరు చేసారు కానీ ఈ రోడ్డు కు నిధులు మంజూరు కాకపోవడం చోచనీయం.రాష్ట్రంలోకొత్తగా అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం అయినా, పార్వతీపురంగోళీలు జంక్షన్ - అలమండ ఒరిస్సా, ఆంధ్ర బోర్డర్ మధ్య గల రహదారి ఉన్నతధికారులు, పాలకులు ద్రుష్టి సారించి పూర్తి స్థాయి మరమ్మతులు చేప ట్టడానికి ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## బెల్ట్ షాపుల్లో మద్యం జోరు

### ఎన్నికల నియమావళి పాటించని మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులు చోద్యం చూస్తున్న ఎక్సేంజ్ అధికారులు

గాజువాక, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్

ఉపాధ్యాయ ఎన్నికల కోసం ఎన్నికల నియమావళి అనుసరించి 48 గంటలు పాటు మద్యం షాపులు తెరవకూడదని నిబంధన ఉండటం వలన ఎక్సేంజ్ అధికారులు మద్యం షాపులకు సీలు వేసినప్పటికీ మద్యం షాపుల నుంచి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా జోరుగానే సాగుతున్నప్పటికీ ఎక్సేంజ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. మామూలు మత్తులో ఉన్న ఎక్సేంజ్ అధికారులు మద్యం జోరుగా బెల్ట్ షాపులకు వెలుతున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నవారు కనీసం బెదరకపోవడం ఇందుకు నిదర్శనం. బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపుతామన్న కూటమి ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఎక్సేంజ్ అధికారులు పనిచేస్తున్న తీరు ఇట్టే అర్థమవుతుంది. గాజువాక ఎక్సైజ్ శాఖలో రోజురోజుకు అవినీతిమయం పెరిగిపోవడంతో మద్యం జోరుగా అమ్ముతున్నారని గుసగుసలు వినబడుతున్నాయి. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినమైన కేసులు పెడతామని ప్రభుత్వం ఎన్నిసార్లు చెప్పినప్పటికీ ఎక్సేంజ్ అధికారులు బెల్ట్ షాప్ నిర్వాహక్కులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అర్థం కావడం లేదని పలువురు ఎద్దేవా చేస్తున్నారు. గాజువాక ఎక్సైజ్ శాఖ పరిధిలో మద్యం దుకాణాల్లోనే కాకుండా బెల్ట్ షాపులు ఇతర దుకాణాల్లో కూడా జోరుగానే మద్యం దొరుకుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ అధికారుల తనిఖీలో ఒకవేళ మద్యంపట్టుబడినప్పటికీ మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి ఆ కేసు వివరాలను ఎక్సైజ్ శాఖ అధికారుల గుప్పెట్లో ఉన్న లాయర్ కు ఎక్సేంజ్ శాఖ సిబ్బంది కేసు వివరాలను అందిస్తూ ఆ లాయర్ ద్వారా మీకు వేగంగా బెయిల్ వస్తుందని ముద్దాయిలకు చెప్పడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు చూపించిన లాయర్ కి పట్టుబడిన ముద్దాయిలు కేసులు అప్పచెప్పి బెయిల్ తెప్పించుకుని బయటికి రావడం మరో విశేషం. ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రవర్తిస్తున్న తీరుపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ,ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే....

## శ్రీ కనక మహాలక్ష్మి జాతరకు పటిష్టమైన బందోబస్తు

(మొదటి పేజీ నుంచి)

పరిశీలించారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులతో కలిసి చీపురుపల్లిలోని శ్రీ కనక మహాలక్ష్మి దేవాలయంను సందర్శించి, భద్రత ఏర్పాట్లును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ, శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరకు మూడు రోజుల్లో సుమారు 4లక్షల మంది భక్తులు వస్తారన్న అంచనా వేస్తున్నామన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా సుమారు 700మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బందోబస్తును ఆరు సెక్టార్లుగా విభజించామన్నారు. ట్రాఫిక్ రెగ్యులేషను, వాహనాల పార్కింగు, మూవింగు పార్టీలు, దేవాలయం వద్ద, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషను, ముఖ్య జంక్షన్ల వద్ద బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, భక్తులను క్యూ లైన్లలో త్వరితగతిన దర్శనాలు అయ్యే విధంగా చూడాలన్నారు. మఫ్టీలో పోలీసులను నియమించి, గొలుసు, జేబు దొంగతనాలు, ఈవ్ టీజింగు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రహదారిపై వ్యాపారాలు పెట్టకుండా చూడాలని, చీపురుపల్లి మూడు రోడ్లు జంక్షన్ నుండి అమ్మవారి ఆలయ ప్రాంగణం వరకు వున్న మార్గంలో ఎటువంటి వాహనాలు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. కనక మహాలక్ష్మి జాతర కొరకు వచ్చే భక్తుల వాహనాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నేరాలను నియంత్రించేందుకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, వాటిని నిరంతరం పరిశీలిస్తూ, బందోబస్తును పర్యవేక్షించేందుకు తాత్కాలిక కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీని అంచనా వేస్తూ, క్రమబద్ధీకరించేందుకు డ్రోన్స్ ను వినియోగిస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, క్యూ లైన్లను పంపేందుకు, తోటపల్లి కాలువ ఉన్న ప్రాంతాల్లో బ్యారికేడ్లును పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘువులు, రాజాం సిఐ కే.అశోక్ కుమార్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, చీపురుపల్లి ఎస్ఐ ఎల్.దామోదరరావు, గరివిడి ఎస్ఐ లోకేశ్వరరావు, ఆలయ కమిటీ ఛైర్మన్, ఇతర కమిటీ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల.. పోలింగ్ ప్రశాంతం



(మొదటి పేజీ నుంచి)







పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలో 123 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని రిటర్నింగ్ అధికారి, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. పోటీలో పది మంది ఉన్నారని, 22,493 మంది ఓటర్లు ఉన్నారని గుర్తు చేశారు. గురువారం ఉదయం ఆంధ్రా యూనివర్శిటీ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశామని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కనీస వసతులు కల్పించామని చెప్పారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. అన్ని జిల్లాల పరిధిలో పోలింగ్ నెమ్మదిగా ప్రారంభమైనప్పటికీ క్రమేణా జోరందుకుందని వివరించారు. విశాఖపట్టణం జిల్లాలో సున్నితమైన కేంద్రాలు ఎక్కడా లేవని విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులుగా కలెక్టర్ చెప్పారు. మార్చి 03వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.





## అరకులోయలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం



అరకులోయ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ అరకులోయలో గురువారం ప్రశాంతంగా జరిగింది.ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల అధికారులు పోలింగ్ నిర్వహించారు.దీంతో ఈ ఎన్నికల్లో పట్టభద్రులు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మధ్యాహ్నం 12 గంటల సమయం వరకు 78.94% ఓట్లు పోలైనట్టు స్థానిక తహసిల్దార్ ఎం. వి.వి. ప్రసాద్ విలేకరులకు తెలిపారు.ఈ పోలింగ్ బూత్ లో 134 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని ఆయన చెప్పారు.పోలీసుల పటిష్ట బందోబస్తు మధ్య సజావుగా పోలింగ్ జరిగింది.పోలింగ్ కేంద్రం పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ ను అమలు చేశారు.అయినప్పటికీ ఓటర్లను పోలీసులు తనిఖీ చేసి పోలింగ్ కేంద్రానికి పంపించడం కనిపించింది. అరకులోయ పోలింగ్ కేంద్రాన్ని పాడేరు డిఎస్పి షేక్ సహాబాజ్ అహ్మద్,స్థానిక ఏ ఈ ఆర్ ఓ, తహసిల్దార్ ఎం.వి.వి. ప్రసాద్,స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

## జనసంద్రాన్ని తలపించిన 'తీరం'















# అధికారులూ.... ఈ ఆక్రమణలు కనిపించలేదా...

- ఆక్రమణల తొలగింపులో రెవెన్యూ ఓవర్ యాక్షన్.
- నిరుపేదల ఇళ్ల కూల్చివేత పై మండిపాటు
- దర్జాగా ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు
- చక్రం తిప్పుతున్న రెవెన్యూ ఉద్యోగి
- నిరాశ్రయులై రోడ్డున పడ్డ నిరుపేదలు.

**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**



మండలంలోని సుందరయ్యపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపులో రెవెన్యూ అధికారులు చేసిన ఓవర్ యాక్షన్ పై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఆక్రమణల తొలగింపులో గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్ కి సైతం చెప్పకుండా ఉద్దేశ పూర్వకంగా కొందరివి మాత్రమే ఆక్రమణలు తొలగించారని బాధితులు వాపోతున్నారు. గ్రామానికి చెందిన మొల్లి రాజమ్మ తన ఇద్దరు ఆడపిల్లలతో గ్రామంలో ఇళ్లు లేకుండా నివసిస్తోందని, ఆర్థిక ఇబ్బందులున్నా తిని తినక పైసా పైసా కూడబెట్టి సరిపోక అప్పులు చేసి జగనన్న కాలనిలో సెంటుంపావు స్థలంలో రేకులతో కట్టుకున్న నివాసాన్ని రెవెన్యూ అధికారులు తహసీల్దార్ అధ్యక్షతన నేలమట్టం చేసారు. మరి ఇదే భవనానికి అనుకొని ఒకవైపు గెడ్డను, మరోవైపు రోడ్ ను ఆనుకుని ఉన్న భవనం జోలికి అధికారులు వెళ్లకపోవడం పై గ్రామస్తులు బాహాటంగా రెవెన్యూ అధికారుల తీరును ఎండకడుతున్నారు. సదరు భవనం గ్రామ రెవెన్యూ ఉద్యోగి కుటుంబ సభ్యుడు కావడంతో తహశీల్దార్ గారి దృష్టి అటు పడలేదట. పైగా ఈ ఇంటి యజమాని ఈ గ్రామానికి చెందిన వాడు కాకపోవడం విశేషం. వడ్డించే వాడు మనవాడైతే పంక్తి చివర కూర్చున్నా పరవాలేదన్న చందంగా ఎక్కడో కోటపాడు మండలానికి చెందిన వ్యక్తికి అచ్చియ్యపేట జగనన్న లేఔట్ లో ప్లాట్ నంబర్ 54ను ఎవరు, ఎప్పుడు, ఎలా, ఎందుకు కేటాయించారు ? సదరు రెవెన్యూ ఉద్యోగి కుటుంబ సభ్యుడు కావడంతో ఏకంగా జగనన్న కాలని రహదారులు, గెడ్డలను ఆక్రమించి ఐదు సెంట్ల ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు సాగిస్తున్నా కళ్లు లేని కబోధుల్లాగ రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తుండడం గమనార్హం. అంతేనా సర్వే నంబర్ 428లో కొండ పోరంబోకు భూమిలో ఉన్న పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి రైతు భరోసా కేంద్రం వరకు ఉన్నవన్నీ అక్రమణలే అయినప్పటికీ రెవెన్యూ అధికారులు ఎల్పీసీలు మంజూరు చేశారు. ముందు తహశీల్దార్ మంజూరు చేసిన ఒరిజినల్ ఎల్పీసీలు కూడా ఆక్రమణల తొలగింపు కోసం వచ్చిన తహసీల్దార్ తీసుకొని వెళ్లిపోయారని వాపోయారు. చట్టం అందరికీ ఒకేలా ఉంటే ఒక్క మా ఇళ్లు మాత్రమే ఆక్రమణ అయ్యిందా? మిగిలినవి తహశీల్దార్ చుట్టాలవా? అవి ఆక్రమణలు కావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి రోడ్డునపడ్డ కడు పేదలకు న్యాయం చేయాలని, రెవెన్యూ ఉద్యోగి బంధువు అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# నీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక చర్యలు

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

**- గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు ఆదేశం**



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**

వేసవికాలం సమీపించడంతో జిల్లాలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షణ అధికారికొ చరవాణిలో మాట్లాడి జిల్లా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా నీటి ఎద్దడి ఎదురయ్యే గ్రామాలను గుర్తించి అక్కడ ఉన్న రక్షిత మంచినీటి పథకాలను మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ప్రధానంగా ఉద్దాన ప్రాంతానికి తాగునీరు అందిస్తున్న ప్రధాన రక్షిత మంచినీటి పథకం పనితీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లాలో ఇతర మండలాల్లో ఉన్న రక్షిత మంచినీటి పథకాలు పనితీరుపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బోరు బావులు మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. తాగునీటి అవసరాలకు నిధులు కొరత లేదని ప్రభుత్వం ఈ మేరకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# పలు శైవ క్షేత్రాలలో అన్నదానాలు



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**

శివరాత్రి ఉత్సవాలను పురష్కరించుకొని మండల కేంద్రంలో పలు శైవ క్షేత్రాలలో సుమారు 5వేలు మందికి భక్తులకు గ్రామ పెద్దలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలం తులసిపేట గ్రామంలో శ్రీకాశివిశ్వేశ్వరస్వామి దేవాలయం వద్ద గ్రామస్థులు సుమారు 2వేలు మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, టీడీపీ నాయకులు వెలమల కామేశ్వరావు, తర్ర రామక్రిష్ణ, నంబాళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోగల యలమంచిలి, దంత, కురుడు, తర్లిపేట, సౌడం, జర్జంగి శివాలయ అవరణలో గ్రామస్థులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.
పోటో: 2. తులసిపేటలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

## ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా నిలిచిన కూటమి నాయకులు

**లక్కవరపుకోట ఫిబ్రవరి ) మేజర్ న్యూస్**

మండలము గురువారం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా, ఏ పీ టి ఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘు వర్మ గెలుపుకు మద్దతుగా కూటమి నాయకులూ నిలిచారు కూటమి ప్రభుత్వము ఏర్పాటు చేసిన శిబిరం వద్ద ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ మరియు లక్కవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి రఘురామ రాజు గెలుపు ఓటింగ్ సరళి పై చర్చించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, పాఠశాలల అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యా రంగంలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి అభ్యర్థి విజయం కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆలయ ఉత్సవాలు ప్రారంభం



**ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**

మండలం లొద్దలపేట గ్రామంలో వెలసి యున్నటువంటి రామాలయం శతజయంతి ఉత్సవాలకు సిద్ధమయ్యింది. గడచిన ఆరు నెలలుగా గ్రామస్తులు ఆలయ శతజయంతి ఉత్సవాలు నిర్వహించేందుకు సంకల్పించారు. ఈ ఆలయం నిర్మించి మార్చి నెల రెండో తేదీ నాటికి వందేళ్లు పూర్తిగా కావడంతో ఉత్సవాలు జరిపేందుకు గ్రామస్తులు ముందుకు వచ్చారు. ఆలయంలో ఉన్న పంచలోహ విగ్రహాల స్థానంలో మూలవిరాట్లు ఏర్పాటు చేసేందుకు సంకల్పించారు. ఆలయం జీర్ణావస్థకు చేరుకోవడంతో పునర్నిర్మాణం సాగించారు. అలాగే ఆలయ వాస్తు ప్రకారం నిర్మాణాల చేపట్టారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో మూడు రోజులు పాటు సందడి వాతావరణం నెలకొల్పాలని భావించారు. గడచిన వారం రోజులగా గ్రామస్తులు కట్టుబాట్లతోనూ ఉంటూ పూజలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా యజ్ఞోధులు హోమ కార్యక్రమం చేపట్టేందుకు యాగశాలను నిర్మించారు. ఈనెల 28 శుక్రవారం నుండి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. వేకువ జాము నుండి పూజా కార్యక్రమాలు ప్రతిష్ట సంకల్పం, విశ్వక్షాన పుణ్యాహ వచనం, పరిషత్ ప్రాయశ్చిత్తం, కుచ్చత్రయం, పంచగవ్యప్రాసన, రిత్విక్ వరుణ, రక్షా సూత్రధారణ, యాగశాల విహారము, అఖండ దీప స్థాపన, షోడశ స్తంభపూజ, అనంతరం బేరదేవతా మూర్తులను ఊరేగింపు పూర్ణ కళాశాల మధ్య నిర్వహించనున్నారు. సాయంత్రం మత్సగ్రహణం, అంకురారోపణం, మంటపారాధన, పతాక ప్రతిష్ట, అగ్ని ప్రతిష్ట, సర్వ దేవత ఆవాహనం, జలాధివాసం, నీరాజనం మంత్రపుష్పం కార్యక్రమంలో నిర్వహిస్తారు. మార్చి 1 న ప్రత్యేక పూజ కార్యక్రమాలు సూర్య నమస్కారాలు, క్షీరాధివాసం, దేవతామూర్తులకు అభిషేకములు, అర్చనలు, ధాన్యాధివాసం తదితర పూజా కార్యక్రమాలు చేపడతారు. 2 న యంత్రస్థాపన, విగ్రస్థాపన, కళావాహన, దృష్టి, కుంభ, దేను, దర్పన దర్శనములు, బలి ప్రధానం, సర్వదర్శనములకు అవకాశం కల్పిస్తారు. ఈ పూజా కార్యక్రమంలో వేద పండితులు పెంట వాసుదేవరావు శర్మ, గ్రామ పురోహితులు కవి కొండల వాసు బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. నారాయణ సేవ, మూడు రోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు

## వైభవంగా ముగిసిన శివరాత్రి జాగరణలు

**లక్కవరపుకోట ఫిబ్రవరి ) మేజర్ న్యూస్**



మండలము శివరాత్రి ఉత్సవాలు శివరాత్రి జాగరణలు బుధవారం అర్ధరాత్రి తో వైభవంగా ముగిసాయి ఈ సందర్భంగా ఉదయం నుంచే శివాలయాలకు శివ భక్తులు తరలి వెళ్లి మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే అర్ధరాత్రి వరకు ఆలయాలలో పూజలు చేస్తూ శివరాత్రి జాగరణ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఎల్ కోట లో శ్రీ గురు బృందం సభ్యులు వీరభద్రస్వామి ఆలయము నుంచి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించగా రాత్రి 10 గంటల నుంచి ఎల్ కోట వీరభద్ర స్వామి ఆలయములో శివార్చన బిల్వార్చన వేద పండితులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యములో నిర్వహించారు అలాగే ఆలయములో నిర్వహించిన కోటి ఒత్తి దీపప్రజ్వలన భక్తులను విశేషంగా ఆకర్శించింది లింగముపేట లో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు రంగారాయ పురం కల్లేపల్లి మల్లివీడు తదితర గ్రామాలలోని శివాలయాలలో భజనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇలాశివ భక్తుల శివనామస్మరణతో శైవాలయాలన్ని శివ నామ స్మరణతో మార్మోగాయి

## సీతంపేట ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన ఏపీవో చినబాబు, డిడి అన్న దొర



**సీతంపేట, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్**

సీతంపేట ఆశ్రమ పాఠశాలను ఐటిడిఏ ఏపీవో చిన్నబాబు మరియు డీడీ అన్నదొర గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రహరీ నిర్మాణానికి సంబంధించిన పనులను పరిశీలించారు. అదే విధంగా పాఠశాల డార్మెంటరీ గదులను పరిశీలించారు. విద్యార్థులకు సాయంత్రం ఇచ్చే అల్పాహారాలను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి వసంత లక్ష్మి, హెచ్ఇ డబ్ల్యూ ఓ పి అమల తర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. 112 ఓట్లుకు గాను 107 ఓట్లు పోలయ్యాయని ప్రిసైడిరగ్ అధికారి (పీవో) ఏ. ప్రభాకర్ తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4 గంటలతో ముగిసిందని ఆయన తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ తన సిబ్బందితో గట్టి బంధోబస్తును ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిలో సర్వేస్‌రోడ్డులో ఏపీటీఎఫ్, యుటీఎఫ్, పీఆర్‌టీయు మరియు తెలుగుదేశం శ్రేణులు వేరువేరు శిభిరాలను ఏర్పాటు చేశారు.
పోటో: 3. కోటబొమ్మాళిలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిస్తున్న అధికారులు

## పోలీస్ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**-వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఏ ఎస్ పి అంకిత సురాన**

**-500 మంది గిరిజనులకు ఉచిత వైద్య పరీక్షలు -రోగులకు ఉచితంగా మందులు పంపిణీ వృద్ధులకు మహిళలకు , వికలాంగులకు దుప్పట్లు , నిత్యవసర సరుకులు పంపిణీల -యువతకు క్రీడా సామాగ్రి అందజేత**




మక్కువ , ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:-

పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం , దుగ్గేరు గిరిజన గ్రామంలో గురువారము నాడు మక్కువ పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి గిరిజనుల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో వందలాది మంది గిరిజనులు రోగ పరీక్షలు చేయించుకున్నారు. ఈ మెగా వైద్య శిబిరానికి పార్వతీపురం సబ్ డివిజినల్ పోలీస్ అధికారి అంకిత సురాన ముఖ్యఅతిథిగా హాజరై మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గిరి శిఖరాల్లో నివసిస్తున్న గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో గిరిజనులకు అండగా తామున్నామంటూ కమ్యూనిటీ పోలీసింగ్లై లో భాగంగా మక్కువ పోలీసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకున్నారు. జేమ్స్ హాస్పిటల్, రాగోలు, శంబర పి హెచ్ సి వైద్య బృందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో 500 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి , ఉచితంగా మందులు అందజేశారు. ఈ మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఎస్పి అంకిత స్వరాన గిరిజనుల ఉద్దేశించి మాట్లాడుతూ... గివిజనులను ఆరోగ్య సమస్యలకు మెరుగైన వైద్యం అందించేందుకు పోలీస్ శాఖ దుగ్గేరులో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు తమ సేవలను అందించనున్నారని ఆమె తెలిపారు. జనరల్ సర్జన్, ఫిజీషియన్, సివిల్ అసిస్టెంట్ సర్జన్, ఆర్తోపెడిక్, వైద్యుల సేవలను గిరిజనులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ వైద్య శిబిరంలో సాధారణ వ్యాధులతో పాటు బిపి, సుగర్, ఈసిజి, ఎకో 2డి పరీక్షలు కూడా నిర్వహించినట్టు ఆమె తెలిపారు. రోగ పరీక్షలు అనంతరం వైద్యులు సిఫార్సు చేసిన మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఏఎస్పి తెలిపారు. వైద్యులు సూచన మేరకు రోగులు మందులను సక్రమంగా వినియోగించుకొని రోగాల బారి నుండి బయటపడాలని ఈ సందర్భంగా ఏఎస్పి అంకిత స్వరాన కోరారు. పోలీస్ శాఖ నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి దుగ్గేరు పరిసర ప్రాంతాలకు చెందిన మైదాన , గిరిశిఖర గ్రామాల నుండి అధిక సంఖ్యలో గిరిజనులు హాజరయ్యారు. మెగా వైద్య శిబిరానికి హాజరైన గిరిజనులకు పోలీస్ శాఖ భోజన సౌకర్యం కల్పించింది. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజన వృద్ధులకు , మహిళలకు వికలాంగులకు పార్వతీపురం ఏఎస్పి ఆధ్వర్యంలో మక్కువ ఎస్ఐ, ఎం వెంకటరమణ తమ సిబ్బంది చేతుల మీదగా నిత్యవసర సరుకులతో పాటు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే గిరిజన యువతలో క్రీడా నైపుణ్యం పెంచాలన్న ఉద్దేశంతో గుంట భద్ర , ఆలగరువు, బాగుజోల , దిగువమెండంగి ,తాడి పుట్టి గిరిజన గ్రామాల యువతకు ఉచితంగా వాలీబాల్ కిట్లు అందజేశారు. పోలీస్ శాఖ మెగా వైద్య శిబిరంలో సేవలందించిన వైద్య అధికార సిబ్బందికి జిల్లా పోలీసుశాఖ అభినందిస్తూ , జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో మక్కువ ఎస్సై వెంకట రమణ ,శంబర పీహెచ్సీ వైద్యులు సాహితీ, జేమ్స్ హాస్పిటల్ వైద్య బృందం, సిఆర్పిఎఫ్ సిబ్బంది తో పాటు గ్రామా పెద్దలు ,యువత పాల్గొన్నారు.

## డైయ్ హెయిర్ మాస్క్‌తో వేసవి వేడిని అధిగమించండి




విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:

వేసవి కాలం సమీపిస్తోంది, దానితో పాటు మండే వేడిని కూడా తీసుకువస్తుంది, ఇది మీ జుట్టు నుండి తేమను తీసివేస్తుంది, దానితో జుట్టు పొడిగా, నిస్తేజంగా,నిర్వహణ కష్టతరంగా మారుస్తుంది. ఈ సీజన్లో జుట్టును ఆరోగ్యంగా హైడ్రేట్ గా ఉంచడానికి, సరైన పదార్థాలతో దానిని పోషించడం చాలా అవసరం. తేమను లాక్ చేయడానికి, జుట్టును దృఢమైనదిగా చేయడానికి, వేసవి నష్టం నుండి జుట్టును రక్షించడానికి కలబంద, కొబ్బరి ఒక ఖచ్చితమైన చక్కని కలయిక. ఈ ప్రయోజనాలను పొందడానికి సులువైన ఇంకా ప్రభావవంతమైన మార్గం కోసం చూస్తున్నట్లయితే, పారాచూట్ అడ్వాన్స్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కొబ్బరి నూనె వన్-స్టాప్ పరిష్కారంగా ఉంటుందని . సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. అలోవెరా, కొబ్బరి యొక్క మంచితనంతో సమృద్ధిగా ఉన్న ఈ తేలికపాటి, జిగట లేని ఫార్ములా గొప్ప పోషణను అందిస్తుందని , ఎటువంటి అదనపు తయారీ అవసరం లేకుండా, వేసవిలో మీ జుట్టును 2 రెట్లు సున్నితంగా, మృదువుగా చేస్తుందన్నారు .డ్రైయ్ నరిషింగ్ హెయిర్ మాస్క్‌ను ఇష్టపడేవారికి, మృదువైన పేస్ట్‌లా తయారుచేయడానికి కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్‌తో తాజా అలోవెరా జెల్‌ను కలపండన్నారు.

## ఉపాధ్యాయఎమ్మెల్సిఓటింగ్ సీతంపేట లో 95.86శాతం పోలింగ్



సీతంపేట ఫిబ్రవరి 27మేజర్ న్యూస్

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఓటింగ్ గురువారం సీతంపేట జి టి డబ్ల్యూ బాలుర ఆశ్రమ పాఠశాల లో జరిగాయి. మొత్తం 121ఓటర్స్ గాను 116మంది తమ ఓటును వినియోగించు కున్నట్టు ఆ వర్గాలు వారి ద్వారా తెలిసింది.43మహిళా ఉపాధ్యాయ ల్లో 41మంది ఓటులో పాల్గొన్నారు. అలాగే 78మంది పురుష ఉపాధ్యాయులు కు 75మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరక్కుండా స్థానిక ఎస్ ఐ అమ్మన్న రావు, ఏ ఎస్ ఐ సంజీవ రావు ఆధ్వర్యంలో 144సెక్షన్ అమలు చేశారు, పాఠశాలకు ఎదురుగా నున్న షాపులన్ని ముందస్తు గా మూయించారు. యూటీఫ్, ఏపి టి ఎఫ్, గిరిజన ఉపాధ్యాయ సంఘం నేతలు తమ తమ అభర్థుల గెలుపు కోసం పనిచేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ పర్యవేక్షణలో ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :

ఉత్తరాంధ్ర లో శుక్రవారం జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పర్యవేక్షణలో భాగంగా రణస్థలం మండలంలో జడ్పీహెచ్ హై స్కూల్ లో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు కూటమి అభ్యర్థి పాకలపాటి రఘు వర్మ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, లంక ప్రభాకర్ రావు, డి జి ఎం ఆనందరావు , పిసిని జగన్నాథం , రౌతు శ్రీనివాసరావు , కుప్పిశెట్టి లక్ష్మణ్ , లక్ష్మీ ప్రసాద్, రామారావు , గొర్లె లక్ష్మణ్ ,కాగిత రమణ , ఉపాధ్యాయులు, మద్దతుదారులు,కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీరమాంబ సహిత గిరినాగేశ్వర తీర్థం ఆకట్టుకున్న ఎడ్ల పరుగుపందాలు

లక్కవరపుకోట, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్

మండలములోని లచ్చిమిపేట గ్రామములో వెలసిన శ్రీ వీరమాంభ సహిత గిరినాగేస్వర గురు వారం వైభవంగా నిర్వహించారు శివరాత్రి రోజున ప్రారంభం అయినధీ మొదటి రోజు ఆలయములో స్వామి వారికీ అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు రెండవరోజు కూడా పూజలు నిర్వహించారు ఈ సందర్బంగా నిర్వహించిన ఎడ్ల బండ్ల పందాలు చూపరులను ఆకట్టుకున్నాయి భక్తుల కోసం నిర్వాకులు గురువారం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు మహిళలలకు ముగ్గుల పోటీ నిర్వహించారు గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక 98.63% ఓటింగ్ నమోదు

లక్కవరపుకోట, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది ఎల్ కోట మండలములో ఉన్నత పాటశాలలకు చెందిన ఉపాధ్యాయులకు ఓటు హక్కు ఎన్నికల కమీషన్ కల్పించగా మండలములో కేవలం 63 మంది కి ఓటు హక్కు లభించింది వీరిలో పురుష ఓటర్లు 47 మహిళా ఓటర్లు 16 మందికి గాను గురువారం ఎన్నికల్లో పురుషులు 46 మంది మహిళా ఓట ర్లు 15 మంది మొత్తం ఓటర్లు ఎల్ కోట మండల కేంద్రం లో ని జడ్పీ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగు కేంద్రంలో తమ ఓటును వినియోగించుకున్నారు అని ఆర్ ఓ గా వ్యవహరించిన ఎల్ కోట మండల తహసీల్దార్ ప్రసాద రావు తెలిపారు ఈ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులు పోటీకి నిలిచారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ అప్పారావు డి టి రమేష్ ఆర్ ఐ సన్యాసిరావు గణాంక అధికారి వి ఆర్ ఓలు గణేష్ ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్...

పాలకొండ,మేజర్ న్యూస్



పాలకొండ నియోజకవర్గ పరిధిలో వీరఘట్టం పాలకొండ, భామిని, సీతంపేట లో ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది.నియోజకవర్గం లో 586ఓట్లు ఉండగా 558 ఓట్లు పోలయ్యాయి. వీరఘట్టం మండల పరిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి సంబంధించి ఓటర్ ల సంఖ్య 120 మంది ఓటర్లు ఉండగా పురుషులు 81 ఓట్లను వినియోగించుకున్నారు మహిళలు 36 ఓట్లు ఉండగా 36 మంది కూడా ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే పాలకొండ మండల పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 301 కి గాను పురుషులు 178 మంది ఓట్లు వినియోగించుకోగా స్త్రీలు 105 మంది వినియోగించుకున్నారు అలాగే సీతంపేటలో 116 మంది ఓటు హక్కును వినియోగించుకోగా భామినిలో 42 మంది అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు పోలింగ్ కేంద్రాలలో సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి తనిఖీలను నిర్వహించారు ఏ విధమైనటువంటి సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి ఎం రాంబాబు సిఐ ఎం చంద్రమౌళి ఎస్సై ప్రయోగ మూర్తి ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు పోలింగ్ బూతులు వద్ద నిర్వహించారు మొత్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

## ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ 94 వ వర్ధంతి వేడుకలు

తె ర్లాం ఫిబ్రవరి 27(మేజర్ న్యూస్ )



స్వాతంత్ర్య సమర యోధుడు చంద్ర శేఖర్ ఆజాద్ 94వ వర్ధంతి వేడుకలు స్థానిక గ్రంథాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రంధాల య అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి అధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముందుగా చంద్ర శేఖర్ ఆజాద్ చిత్ర పటాన్ని కి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చంద్ర శేఖర్ 1906 లో తమిళనాడు రాష్ట్రంలో జన్మించారని తెలిపారు. ఈయన భారత దేశం కోసం ప్రాణాలు పణ %శీ% గా పెట్టీ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన వీర యోధుడు గా అభివర్ణించారు. కార్య క్రమం లో ఆయనతో పాటు ఉపాధ్యాయులు కె. విస్సూ పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే



ఆమదాలవలస, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శాసనసభ్యులు కూన రవికుమార్ ఆమదాలవలస నియోజకవర్గంలో గల పోలింగ్ కేంద్రాలు (ఆమదాలవలస, పొందూరు, సరుబుజ్జిలి, బూర్జ) వద్ద కూటమి నాయకులతో కలిసి ఓటింగ్ స్లిప్పులు అందించే కేంద్రాన్ని గురువారం పరిశీలించి, ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కూటమి పార్టీల శ్రేణులకు సూచించారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా శతశాతం ఓటింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కూన వెంకట సత్యనారాయణ, నాగళ్ళ మురళీధర్ యాదవ్, జీడి ప్రసాద్, పాతిన రమణమూర్తి, బోయిన సునీత, ఎన్ని శ్రీదేవి, రెడ్డి రాంబాబు, ఎండ అప్పల నాయుడు, సంపతి రావు మురళి కిల్లి సిద్ధార్థ, అన్నెపు రాము, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కుంభాబిషేకము

లక్కవరపుకోట, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్



మండలములోని రంగరాయపురం గ్రామం లో మహాశివరాత్రి సందర్బంగా మహాశివునికి కుంబాభిషేఖం వైభవంగా నిర్వగించారు ప్రతి ఇంటి నుంచి బిందెలతో మహిళలు నీళు తెచ్చి మహాశివుని అభిషేకం భక్తి శ్రద్దలతో నిర్వహించారు ఈ కార్యక్రమం లో మహిళలు అధికసంఖ్య లో అల్గోన్నారు

## సంతబొమ్మాళి లో 98శాతం పోలింగ్

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్ :



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సంతబొమ్మాళి లో గురువారం 98శాతం పోలింగ్ ప్రశాంతం గా జరిగింది. సంతబొమ్మాళి మండలం లో 52మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా అందులో 51మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.స్థానిక ప్రాథమికొన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన ఈ పోలింగ్ కేంద్రాన్ని టెక్కలి ఆర్డీఓ కృష్ణ మూర్తి పరిశీలించగా. సంతబొమ్మాళి ఎస్ ఐ సింహాచలం ఆధ్వర్యంలో గట్టి బందోబస్త్ నిర్వహించారు.

## స్ట్రాంగ్ రూమ్ లో బ్యాలెట్ బాక్సులు భద్రం

**-ఏఅభ్యర్థుల సమక్షంలో ప్రక్రియను నిర్వహించిన రిటర్నింగ్ అధికారి ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :-





ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా వినియోగించిన బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు. ఉత్తరాంధ్ర పరిధిలోని ఆరు జిల్లాల నుంచి వచ్చిన ఓటర్లు వేసిన బ్యాలెట్ పేపర్లలో కూడిన బాక్సులు గురువారం రాత్రికి ఏయూలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కౌంటర్ వద్దకు చేరుకోగా వాటిని పరిశీలించి స్థానిక అధికారులు స్వీకరించారు. అనంతరం వాటిని స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. బ్యాలెట్ పేపర్లలో కూడిన బాక్సులను భద్రపరిచిన గదులకు అభ్యర్థుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి సీలు వేశారు. ఎన్నికల కమిషన్ పేర్కొన్న అన్ని రకాల నింబంధనల్ని పాటించి సంబంధిత ప్రక్రియలను పూర్తి చేసారు. మరలా వాటిని మార్చి 03వ తేదీన అభ్యర్థుల సమక్షంలో తెరవనున్నారు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సుడిగాలి పర్యటన చేసిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఐపీఎస్.

## -పార్వతీపురం పట్టణం, గరుగుబిల్లి లలో వున్న పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ





పార్వతీపురం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :

పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఐపిఎస్ జిల్లా వ్యాప్తంగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలుజరుగుతున్ననేపద్యంలో,పార్వతీపురం పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, గరుగుబిల్లి లో జిల్లా పరిషత్ స్కూల్ లో గల పోలింగ్ కేంద్రాలను ఈరోజు జిల్లా ఎస్పీ సందర్శించారు. ఉపాధ్యాయులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఐపిఎస్ తెలిపారు. ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు గురువారం పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం , కురుపాం, సాలూరు, పాలకొండ నియోజకవర్గాలలో జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ సుడిగాలి పర్యటన చేస్తూ పలు పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. క్యూలైనులు, ఎన్నికల తీరును, భద్రత చర్యలను పర్యవేక్షించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఓటర్లు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పోలింగ్ కేంద్రంలోకి పంపాలని, ఎలక్ట్రానిక్ పరికరాలు, నిషేధిత వస్తువులు అనుమతించవద్దని జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీచేసి, పలు భద్రతాపరమైన సూచనలు చేసినారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 15 ప్రాంతాలలో ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఏదైనా అనుకోని సమస్య తలెత్తితే వెంటనే చేరుకునే విధంగా రూట్ మొబైల్ పార్టీలను, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటు చేసుకుంటే ప్రత్యేక బృందాలు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని సమస్యను పరిష్కరించి శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటాయన్నారు. జిల్లాలో మొత్తం 301 మంది పోలీసులు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఎవరు గుంపులుగా ఉండరాదన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు కలిగించాలని ప్రయత్నించిన, అవాంఛనీయ ఘటనలు సృష్టించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఉపాధ్యాయులు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి సూచించారు.

## ప్రారంభానికి సిద్ధంగా ఉన్న గంగాదేవి పేట వాటర్ ట్యాంక్

మునగపాక ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్



మండలంలోమూలపేట పంచాయతీ గంగాదేవి పేట గ్రామంలో గతంలో నిర్మించిన పదివేల లీటర్ల ట్యాంకు శిధిలమైనందున జల జీవన మిషన్ పథకం లో 43 లక్షల వ్యయంతో 20 వేల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంకు మరియు ఇంటింటికి కొ లాయిలు లను గత ఏడాది ఫిబ్రవరి నెలలో ప్రారంభించడం జరిగింది ఇప్పటికే ట్యాంకు పనులు పూర్తయినవి అలాగే ఇంటింటికి కొలాయి పైపులైను పనులు కూడా పూర్తయినది గంగాదేవి పేట గ్రామం నుండి మెయిన్ రోడ్డు వరకు కూడా వాటర్ సదుపాయం కల్పించే ఉద్దేశంతో పైపులైను వేయడం జరిగింది ఈ పైపులైను పనులను అధికారులు అతివేగంగా చేసినందుకు గ్రామ ప్రజలందరూ అధికారులకు మరియు కాంట్రాక్టర్కు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారు అతి త్వరలో ఈ వాటర్ ట్యాంక్ ను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మరియు ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని మూలపేట పంచాయతీ సర్పంచ్ బీసెట్టి గంగఅప్పలనాయుడు ఆధ్వర్యంలో మూలపేట ఉప సర్పంచ్ మొల్లేటి దేవిచంద్ర పర్యవేక్షణలో గ్రామంలో ఉన్న నాయకులు ప్రజలు సహకారంతో ఏటువంటి ఇబ్బందులు లేకుండా నిర్మించడం జరిగింది. ఈ వాటర్ ట్యాంకు ప్రారంభమైన నుంచి ఎటువంటి మంచినీటి సమస్య ఉండదని ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర తెలిపారు

## రెండవ రోజు పోతురాజు బాబు ఆలయానికి పోటెత్తిన భక్తులు.



రావికమతం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:

చీమలపాడు పంచాయతీ కళ్యాణపులోవ పోతురాజు పెద్దింటి అమ్మ వార్ల దేవాలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మరిపెన్నడూ లేని విధంగా తరలివచ్చిన భక్తులతో ఆలయం వద్ద ఇసుకేస్తే రాలనంత రద్దీగా మారింది. దొండపూడి నుంచి కళ్యాణపు లోవ ఆలయం వరకు ఉన్న రహదారి పొడుగున భక్తులు బారులు తీరారు. ఊహించని విధంగా తరలివచ్చిన భక్తులతో ఎక్కడికక్కడే రాకపోకలు స్తంభించిపోయేయి. ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు కొత్తకోట సిఐ కోటేశ్వరరావు, ఎస్సై శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది శక్తి మేరకు కృషి చేశారు. దొంగతనాలు జరగకుండా నిఘా ముమ్మరం చేశారు. స్నాన ఘట్టాల వద్ద ఎటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించారు. ఆలయం వద్ద క్యూ లైన్ లో తొక్కిసలాట తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్




రావికమతం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన 92వ పోలింగ్ బూత్ లో 52 మంది ఓటర్లకు గాను 51 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన పోలింగ్ నిర్దేశించిన సమయానికే మధ్యాహ్నం నాలుగు గంటలకు ముగిసింది.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక ఓటింగ్.

గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 27, (మేజర్ న్యూస్):

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఓటింగ్ ప్రక్రియ గురువారం గుమ్మలక్ష్మీపురం మండలం లో ప్రశాంతంగా జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు.భద్రగిరి ఎపి రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. 189 మంది ఓటర్ల ఉండగా, 183 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తాసిల్దార్ శివన్నారాయణ పర్యవేక్షణలో ఎల్విన్ పేట ఎస్ఐ బిడ్డిక శివప్రసాద్ పర్యవేక్షించారు.

## జిల్లావ్యాప్తంగా ప్రారంభమైన ఎమ్మెల్సి పోలింగ్ ప్రక్రియ

## -స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




పార్వతీపురం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికకు సంబంధించి జిల్లావ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన ఉపాధ్యాయుల ఓటరు స్లిప్పులను పరిశీలించారు. అనంతరం పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను తిలకించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 15 పోలింగ్ కేంద్రాల్లో ఎమ్మెల్సి ఎన్నిక జరుగుతుందని, 2,333 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో ఉదయం 8.00గం. లకే ఎన్నికల అధికారులు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించారని, సాయంత్రం 4.00గం.ల వరకు కొనసాగుతుందని అన్నారు. అన్ని కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తును జిల్లా ఎస్పీ ఏర్పాటుచేశారని, తద్వారా జిల్లా అంతటా పోలింగ్ ప్రశాంతంగా జరుగు తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఓటరు తమ ఓటును బ్యాలెట్ బాక్సులో సక్రమంగా వేసేలా చూసుకోవాలని, ఎటువంటి మొబైల్ ఫోన్ల ద్వారా ఎన్నికను చిత్రీకరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీచేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్సులను కలెక్టరేటుకు తీసుకువచ్చి, అక్కడి నుంచి విశాఖపట్నంలోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి పంపడం జరుగుతుందని మీడియాకు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఉన్నాయని, పార్వతీపురం కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా 15 పోలింగ్ కేంద్రాల తీరును గమనించడం జరుగుతుందన్నారు. ఉదయం 10.00గం.ల సమయానికి జిల్లావ్యాప్తంగా 15.39 శాతం పోలింగ్ నమోదైనట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. తొలుత జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పర్యవేక్షిస్తున్న బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన:

బొబ్బిలి ఫిబ్రవరి 27: మేజర్ న్యూస్:



ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం ఉదయం ప్రారంభమైన ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను ముఖ్యనాయకులతో కలిసి బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అత్యధిక ఓటింగ్ శాతం కలిగిన బొబ్బిలి పట్టణం మరియు బొబ్బిలి మండలానికి సంబంధించిన గొల్లపల్లి పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లి, పోలింగ్ ప్రక్రియును గురించి పార్టీ ఏజెంట్లు, నాయకులతో లిఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచే మిగిలిన పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ శాతం, ఏర్పాట్లను గురించి వాకబు చేశారు.. తెర్లాం, బాడంగి, రామభద్రపురం మండలాలలో దాదాపు 70-80% ఓటింగ్ పూర్తయిందని, బొబ్బిలిలో సుమారు 60-65% ఓటింగ్ (ఇప్పటివరకు) జరిగినట్లు తెలిపారు. కూటమి బలపరిచిన అభ్యర్థి లిశ్రీ పాకలపాటి రఘువర్మ అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని తెలిపారు.

## గుల్లేపల్లి గ్రామంలో వైభవంగా సీతా రాముల వారి తీర్థ మహోత్సవం.



కే కోటపాడు, ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్)

అనకాపల్లి జిల్లా, కే కోటపాడు మండలం, గుల్లేపల్లి గ్రామంలో గురువారం అత్యంత వైభవంగా సీతారాముల తీర్థ మహోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తీర్థాలు రాబోయే తరాలకు దిక్సూచిగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే గ్రామంలోని ప్రజలు ఉదయం నుంచి ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. సర్పంచ్ బండారు దేవుళ్ళు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తీర్థ మహోత్సవంలో ఎంపీటీసీ సభ్యుడు కసిరెడ్డి దేముడు బాబు, కూటమి నాయకులు రాళ్లపల్లి దేముడు బాబు, నీటి సంఘం ప్రెసిడెంట్ తంగేటి ముత్యాలు( శ్రీను) బోను గంగు నాయుడు,గేదెల ప్రసాద్ రాళ్లపల్లి శ్రీరామ్ మూర్తి, కడుపుట్ల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ప్రత్యేక ఆకర్షణగా శిఖర జ్యోతి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:




మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం బోడికొండపై శిఖరజ్యోతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బుధవారం రాత్రి ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతో కలిసి శిఖరజ్యోతిని వెలిగించారు. శిఖరజ్యోతి రెండు రోజులు పాటు వెలగనుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బోడికొండపైకి చేరుకుని శిఖర దీపాన్ని దర్శించుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే లోకం నాగమాధవి దంపతులు క్షేత్రపాలకులు శ్రీఉమాసదాశివస్వామి వారిని, సీతారాములని, కొండపైన కోదండ రాముడ్ని దర్శించికుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే నాగమాధవి స్వామి వారికి ప్రార్థించారు. శ్రీరామతీర్థం సేవాసంఘం ఆధ్వర్యంలో శిఖర జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు లోకం ప్రసాద్, గేదెల రాజారావు, యడ్ల గోవిందరావు, కరుమజ్జి గోవిందరావు, పతివాడ అచ్చింనాయుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో రెండోరోజు కొనసాగిన భక్తుల రద్దీ

నెల్లిమర్ల, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థానికి రెండోరోజు గురువారం అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. శ్రీసీతారాములు, శ్రీఉమాసదాశివస్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం శివనామ, శ్రీరామ నామస్మరణతో మార్మోగింది. వేలాదిమంది భక్తులు బోధికొండపైకి ఎక్కి, అక్కడున్న శ్రీకోదండరాముడ్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. బుధవారం రాత్రి శివరాత్రి జాగరణ చేసిన భక్తులు అర్ధరాత్రి 12 గంటల నుంచి ఆలయానికి రావడం మొదలుపెట్టారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలతో పాటు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన భక్తులు స్వామి వారి దర్శనానికి విచ్చేసారు. దీంతో నెల్లిమర్ల-రణస్థలం రహదారి భక్తులతో కిటకిటలాడింది. సాయంత్రం 4 గంటల వరకు రద్దీ కొనసాగింది. ఆలయానికి ఒకేసారి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఇటు నెల్లిమర్ల నుంచి రామతీర్థం వరకు, అటు రణస్థలం నుంచి రామతీర్థం వరకు ప్రధాన రహదారిలో ఉదయం 10 గంటలకు కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించింది. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు ఎంతగా శ్రమించినా వాహనదారులు అడ్డదిడ్డంగా రావడంతో ప్రయోజనం లేకపోయింది. దీంతో భక్తులు, యాత్రికులు నానాపాట్లు పడ్డారు. మహిళలు, చిన్నారులు మండుటెండలో అవస్థలు ఎదుర్కొన్నారు. పోలీసులు కల్పించుకుని ట్రాఫిక్ క్లియర్ చెయ్యడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ రహదారిలో ట్రాఫిక్ నియంత్రణకు సరిపడిన స్థాయిలో పోలీసులు లేకపోవడం కూడా సమస్యకు కారణమని భక్తులు ఆరోపించారు.

## నేడు 11కేవీ ఉప్పాడ ఫీడర్ లైన్ లో మరమ్మతు నిమిత్తం విద్యుత్ అంతరాయం

భీమునిపట్నం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :

పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు నేడు (శుక్రవారం) ఉదయం 09.00 గంటల నుండి సాయంత్రం 03:00 గంటల వరకు,11 కేవీ ఉప్పాడ ఫీడర్ లైన్ లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట మరియు ఇతర మరమ్మత్తుల పనిని చేపట్టాలని ప్రతిపాదించబడిందని ఎ. ఇ. సకరయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమన్నపలెం, రెడ్డులపాలెం, కాపుల దిబ్బడిపాలెం, నగరపాలెం, మంగమారిపేట మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు.కావున ప్రజలు మాతో సహకరించ వలసిందిగా కోరారు.

## షిరిడిసాయి మందిరంలో లక్ష దీపారాధన

### - పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు.



**నరసన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :**

మహాశివరాత్రి సందర్భముగా కలివరపుపేట షిరిడి సాయి మందిరంలో నిర్వహించిన లక్ష దీపారాధన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. బుధవారం సాయంత్రం సాయంకాలం 6 గంటలకు షిరిడి సాయి మందిరం అధ్యక్షులు గొండు స్వామి బాబు, జ్యోతి మొదటి దీపారాధన తో ప్రారంభించిన ఈ కార్యక్రమం అర్ధరాత్రి వరకు కొనసాగింది. భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఆధ్యాత్మిక చింతనతో పూజలు నిర్వహించారు. షిరిడి సాయి భజన సేవా సంఘం ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చిల్లూరి విశ్వనాథం ఆధ్వర్యంలో లింగోద్భవనం కార్యక్రమాన్ని నిర్వహించారు. శివ నామస్మరణతో మందిర ప్రాంగణం అంతా మారు మ్రోగింది. షిరిడి సాయి మందిరం నిర్మాణం చేపట్టిన నాటినుండి వివిధ సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉందని అధ్యక్షులు గోండు స్వామి బాబు అన్నారు. ప్రతి గురువారం నాడు అన్న ప్రసాదాన్ని సుమారుగా 300 మంది వరకు అందిస్తున్నామని ఆయన తెలిపారు. కమిటీ సభ్యులతోనూ భక్తుల సహకారముతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని,సాయిబాబా జన్మదిన వేడుకలు కూడా ఘనంగా నిర్వహించి అన్న ప్రసాదం భక్తులందరికీ అందజేస్తున్నమని స్వామి బాబు తెలియజేశారు. షిరిడి సాయి భజన సేవా సంఘం సభ్యులు వెలమల భాస్కరరావు, పాపారావు, పొట్నూరు నీలాంబరం, వసంత కుమార్,బోయిన ఆనందరావు, నాగేంద్ర పాల్గొన్నారు.

## ఊహ కందని రీతిలో పోటెత్తిన భక్తులు

### -ఎటువంటి అపశృతి ఆస్కారం లేకుండా పోలీస్





## బందోబస్తు - సీఐ కోటేశ్వరరావు కు ప్రశంసలు.

**రాధిక మతం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :**

గతంలో ఎన్నడూ లేనివిధంగా గురువారం ఒక్కరోజే పోతురాజు బాబు ఆలయానికి సుమారు లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చారు. తెల్లవారు జాము నుంచే తండోపతండాలుగా తరలివస్తున్న భక్తులు ను గుర్తించిన కొత్తకోట సీఐ కోటేశ్వరరావు అప్రమత్తమయ్యారు . మొదటిరోజు 350 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. భక్తుల రద్దీకి పోలీసుల సంఖ్య సరిపోతాయి అప్పటికప్పుడు అనకాపల్లి డిఎస్పి తో సంప్రదింపులు జరిపి అదనంగా పోలీస్ లను బందోబస్తు నిర్వహించారు. దీంతో దొండపూడి నుంచి కళ్యాణపులోవ వరకు రోడ్డు పొడుగునా ట్రాఫిక్ అంతరాయం కలగలేదు. రద్దీ దృష్ట్యా జేబుదొంగలు చేతివాటం చూపిస్తానని ముందే గ్రహించిన సిఐ కోటేశ్వరరావు ఎక్కడి కక్కడ మఫ్టీలో పోలీసులతో నిఘా ఏర్పాటు చేశారు. స్నాన ఘట్టాల వద్ద , ఆలయం వద్ద , క్యూ లైన్ ల రహదారిలలో వివిధ ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేశారు. ఎక్కడైతే రద్దీ, ట్రాఫిక్ జామ్, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఈ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించి యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టారు. తప్పిపోయిన బాలబాలికలను నిఘా కెమెరాల ద్వారా కనుగొని వారి తల్లిదండ్రులకు అప్పగించారు. భారీ స్థాయిలో భక్తులు తరలివచ్చినప్పటికీ ఎటువంటి అపశృతి చోటు చేసుకోకుండా పోలీస్ సిబ్బందికి సూచనలు ఇచ్చిన సీఐ కోటేశ్వరరావును ఎండోమెంట్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు భక్తులు కూడా అభినందించారు.

## భీమిలి బీచ్ సముద్ర స్నానాలతో కిటకిట







**భీమునిపట్నం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :**

మహాశివరాత్రి పురస్కరించుకొని భీమిలి బీచ్ భక్తులు స్నానాలతో కిటకిటలాడి%శీ%ది. గురువారం ఉదయం నుంచి భక్తులు భీమిలి బీచ్ కి చుట్టుపక్క గ్రామాల నుంచి ఆటోలోనూ, బైకుల మీద, వ్యాన్ లపై సుమారు 50,000 మంది స్నానాలు ఆచరించారు. అనంతరం భీమిలి లో ఉన్న శివాలయాలను, పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భీమిలి లోని వివిధ సేవా సంస్థలు ప్రసాద వితరణ చేశారు. జీవీఎంసీ వారు వాటర్ సప్లై, స్త్రీలు బట్టలు మార్చుకునే తాత్కాలిక గదులను చేశారు. పోలీస్ వారు ఎటువంటి అవాంతనీయ సంఘటన జరగకుండా బందోబస్త్ ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని పరిశీలించిన గంటా





**భీమునిపట్నం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. అందులో భాగంగా చంద్రంపాలెం హైస్కూల్ లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. కూటమి బలపరిచిన అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మద్దతుగా చంద్రంపాలెం, భీమిలి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల వద్ద పార్టీ నాయకులతో కొంతసేపు మాట్లాడారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్. రాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర కుమార్,గాడు వెంకటనారాయణ, గాడు సన్యాసి నాయుడు,అనిల్ ప్రసాద్,పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, మన్యాల సోంబాబు, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నిక



**నెల్లిమర్ల, పిబ్రవరి 27, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల బాలికోన్నత పాఠశాలలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 183 ఓటర్లకుగాను పురుషులు 121 మంది స్త్రీలు 56 మంది తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఈ పోలింగ్ కేంద్రంలో 96.72 పోలింగ్ శాతం నమోదైంది. పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సందర్శించారు. తహశీల్దార్ సుదర్శనరావు, ఎన్నికల డిటి జగన్, పిఓ డి నరేష్ పర్యవేక్షణలో ఎన్నిక సజావుగా సాగింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మాధవి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే లోకం నాగమాధవి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె భోగాపురం, పూసపాటిరేగ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో కూటమి నాయకులు చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, ఆల్తి శ్రీనువాసరావు, జనా ప్రసాద్, నల్లి చంద్రశేఖర్, యడ్ల గోవిందరావు, నక్కాన వెంకటరావు, అప్పికొండ రవికూమార్, సారిపల్లి బాబూరావు, రేగాన గోవిందరావు పాల్గొన్నారు.

## భావితరాలకు తెలుగుదేశం పార్టీ దిక్సూచి : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.

### - పార్టీ సభ్యత్వ గుర్తింపు కార్డులు అందజేత. - సభ్యత్వ సహకరించిన అందరికీ ధన్యవాదాలు.



**నరసన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో కీలక పాత్ర పోషించిన బూత్ , క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులను తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అభినందించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి, పార్టీ అప్పగించిన బాధ్యతలను సంపూర్ణ నిర్వహణలో భాగస్వాములైన బూత్ ఇంఛార్జిలకు,యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలకు గ్రామ , మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ భావితరాలకు దిక్సూచి అని, పార్టీ ఆవిర్భావం నుండి పేద,బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని, పేదలకు పక్కా ఇల్లు నిర్మాణం, రెండు రూపాయలకు కిలో బియ్యం, అనేక సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తూ, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పార్టీ కార్యక్రమాల రూపొందించి అన్న ఎన్టీఆర్ అమలు చేశారని, తర్వాత పార్టీ పగ్గాలు చేపట్టిన చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ ఆనంద భరిత ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పాలన సాగిస్తున్నారని, రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షేమనందిస్తూ అభివృద్ధి ఫలాలు అందించేందుకు కర్తవ్యానిష్టతో ముందుకు సాగుతున్నారని, అటువంటి పార్టీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం గొప్ప విషయమని, కార్యకర్తల సంక్షేమానికి భీమా రూపకల్పన తెలుగుదేశం పార్టీ ప్రత్యేకతగా ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన నియోజకవర్గ కన్వీనర్ బగ్గు అర్చనను, నియోజకవర్గ టిడిపి నాయకులను ప్రత్యేకంగా అభినందించారు.

## గురువులు ఎన్నికలో ఉరకలేసిన ఉత్సాహం

### -పోటా పోటీగా శిబిరాలు. శత శాతం పోలింగ్. - సజావుగా ఎన్నికలు జరిపించిన ఎమ్మార్వో.ఎస్సైలు.!







**మెరకముడిదాం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్.**

మెరకముడిదాం మండలంలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువుల్లో మంచి ఉత్సాహాన్ని నింపింది. ఒకరికి ఒకరు పోటీ పడి శత శాతం పోలింగ్ మధ్యాహ్నం మూడు గంటల సమయానికే పూర్తి చేయించ గలిగారు. ముగ్గురు అభర్ధులు తరపున ఎన్నికల కేంద్రానికి దూరంగా, అదికారులు సూచించిన ప్రదేశం లో శిబిరాలు ఏర్పాటు చేసి పోలింగు సజావుగా జరిగేందుకు వారి వారి అభ్యర్ధుల తరఫున కృషి చేసారు. దీంతో మెరకముడిదాం మండలం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కొరకు కేటాయించిన బూత్ నెంబర్ 55 లో 55 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సజావుగా వినియోగించుకున్నారు. దీంతో శత శాతం పోలింగ్ పూర్తయింది. ఇదిలా ఉండగా ముఖ్యంగా ఏపీటీఎఫ్ అభ్యర్థిగా పాకలపాటి. రఘువర్మ , పి ఆర్ టి యు అభ్యర్థిగా గాదె. శ్రీనివాసల నాయుడు, పిడిఎఫ్ తరపున నిలుచున్న అభ్యర్థి కోరెడ్ల. విజయ గౌరీలుకు యుటిఎఫ్ మద్దతు తెలిపి ప్రచారకులుగా శిబిరాలను నిర్వహించి పోలింగ్ చివర వరకు తమ తమ అభ్యర్థులు గెలుపునుకు సాయశక్తుల కృషి చేశారు. అనూహ్యంగా పాకలపాటి. రఘువర్మకు కూటమి మద్దతు పలకడంతో ఎమ్మెల్యే కిమిడి. కళా వెంకటరావు ఆదేశాలతో మండల టిడిపి క్యాడర్ అంతా రంగంలోకి దిగి పనిచేసింది. పోలింగ్ ముగిసేవరకు మండల టిడిపి కేడరు అక్కడే ఉంది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మాలిక్ నాయుడు పాకలపాటి. రఘువర్మ కు మద్దతుగా ఉన్న టిడిపి శిబిరాన్ని సందర్శించి పోలింగ్ శాతంపై ఆరా తీశారు. అనంతరం మూడు గంటల సమయంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఇదిలా ఉండగా మొదట నుంచీ పి ఆర్ టి యు అభ్యర్థి గాదె. శ్రీనివాసల నాయుడు తరఫున మండల పిఆర్టియు శక్తి వంచన లేకుండా కృషి చేసింది. ఒకానొక దశలో మండలంలో మంచి హైప్ తెప్పించిందని చెప్పాలి. వారి ప్రచారమే ముందున్నట్లు అందరూ భావించారు. అయితే పాకలపాటి రఘువర్మ తరపున మండల టిడిపి పార్టీ ఎప్పుడైతే రంగ ప్రవేశం చేసిందో, అప్పుడు కొంత మేరకు పిఆర్టియు అభ్యర్థి ప్రచారం హైప్ తగ్గిందని ప్రచారం జరిగింది. అప్పటి నుండీ కూటమి అభ్యర్థి ప్రచారమే ముందు వరుసలో ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అలాగే మొదట నుంచి పిడిఎఫ్ అభ్యర్థి తరపున యుటిఎఫ్ రంగంలోకి దిగి ఒకే పందాను ఎంచుకుని విస్తృత ప్రచారం చేసి విజయ గౌరి గెలుపునకు విశేష కృషి చేసింది. మెరకముడిదాం మండలంనకు సంబంధించి మొదట్లో పిఆర్టియు పట్టు సాధించి విస్తృత ప్రచారం చేసినా, ఎన్నికలు వచ్చే సమయానికి కూటమి అభ్యర్థి ప్రచారం లో ముందున్నట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఇక పిడిఎఫ్ అభ్యర్థి విషయానికి వస్తే మొదటి నుంచి వారి పందాతో వారు విస్తృత ప్రచారం చేసి అభ్యర్థి కోరెడ్ల. విజయ గౌరీ గెలుపునకు కృషి చేసి శక్తి వంచన లేకుండా పని చేశారనే చెప్పాలి. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు మండల రెవిన్యూ అధికారి అజూ రఫీ జాన్ ఎన్నికల సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సజావుగా జరిపించారు. దీనికి బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ జె. లోకేష్ కుమార్ సహకరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తలు తీసుకొని ఎన్నికలను సజావుగా జరిపించినందుకు ఉపాధ్యాయ సంఘాలు ఎమ్మార్వో అజూ రఫీ జాన్ కు, సబ్ ఇన్స్పెక్టర్ జె. లోకేష్ కుమార్ కు కృతజ్ఞతలను తెలియజేశాయి.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



**మునగపాక ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్**

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం స్థానిక పోలింగ్ కేంద్రాన్ని పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్ పోలింగ్ సరళనిని పరిశీలించారు,మొత్తం 47 ఓట్లకు,41యొక్క ఓట్లు పోలింగ్ అయినవి, ఎమ్మెల్సీ ఎన్నికల పోలీసు సందర్భంగా ఎటువంటి అమాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ పి ప్రసాదరావు బందోబస్తు నిర్వహించారు, స్థానిక ఎమ్మార్వో ఎస్ ఆది మహేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ వి శేషుబాబు, వీఆర్వో సురేష్ , తదితరులు పాల్గొన్నారు

## సెంచూరియన్ లో జాతీయ దినోత్సవం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో మానవ జీవితంలో సైన్స్ పాత్ర, యోగాపై పరిశోధన అనే అంశంపై మహబుబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి.జీవన్ కుమార్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రామన్ ప్రభావం, యోగాలో సైన్స్ పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, దినేష్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

**చీపురుపల్లి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:**

చీపురుపల్లి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గల విద్యుత్ సరఫరా ప్రాంతాలకు శుక్రవారం విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఈ మేరకు విద్యుత్ శాఖ విజయనగరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి త్రినాధ రావు ప్రకటనలో తెలిపారు. చీపురుపల్లి టౌను, రిక్షా కాలనీ, జి అగ్రహారం, పిల్ల పేట, జగన్నాథరాజు కాలనీ, ఆంజనేయపురం, వంగపల్లి పేట కుమ్మరి వీధి, విజయ కాలనీ, కొత్తగా విడి వీధి, రెడ్డి పేట, రావివలస, విజయరాంపురం, నాగంపేట, కొత్తపేట, ఫైలపేట, గురానపేట గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆయన అన్నారు. గరివిడి మండలంలో బిజీ పాలెం, మందిరవలస, కాపు శంభం, కొండశంభం, అప్పన్నవలస గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 33%ఖ౧% చీపురుపల్లి విద్యుత్ ఉపేంద్రంలో మరమ్మత్తులు చేపట్టుటలో భాగంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని దీనికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు

## కురుపాం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతం.





**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 27, (మేజర్ న్యూస్).**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ఓటింగ్ ప్రక్రియ నియోజకవర్గంలో ప్రశాంతంగా జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. గుమ్మలక్ష్మీపురం మండలం, భద్రగిరి ఎపి రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ఏ పోలింగ్ కేంద్రంలో 189 మంది ఓటర్ల ఉండగా 183 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 96.83 శాతం పోలింగ్ జరిగింది. ఎల్విన్ పేట ఎస్ఐ బిడ్డిక శివప్రసాద్ పర్యవేక్షించారు. అలాగే జియమ్మ వలస మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 91 ఓటర్లకు గాను 78 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 81.75 శాతం ఓటింగ్ జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్విన్ పేట సిఐ బి.హరి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జియమ్మ వలస పోలింగ్ కేంద్రం లో యుటిఎఫ్ మన్యం జిల్లా కార్యదర్శి తోట రమేష్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## శ్రీ ముసలి తల్లి అమ్మవారికి పావు తులం బంగారం విరాళం



**మునగపాక ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్**

మండలంలో అరబుపాలెం గ్రామంలో ప్రసిద్ధి చెందిన, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, శ్రీ ముసలి తల్లి అమ్మవారి కి అనకాపల్లి వాస్తవ్యులు శ్రీ నూకంబిక జ్యూస్ పాయింట్ బొడ్డేడ శ్రీను, బాల జయంతి దంపతులు పావు తులం బంగారం విరాళంగా గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు, ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొయిలాడ మోహన్ గంగాధర్, కార్యదర్శి సరగడం లక్ష్మణరావు, బొడ్డేడ బుజ్జి, ఆడారి మహేష్, కాండ్రేగుల మధు,తదితరులు పాల్గొన్నారు

## రామతీర్థంలో బెల్టుషాపుపై దాడి: వ్యక్తి అరెస్టు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**

మండలంలోని రామతీర్థంలో బెల్టుషాపుపై గురువారం నెల్లిమర్ల పోలీసులు దాడులు నిర్వహించారు. బెల్టుషాపు నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, ఆయన వద్ద ఉన్న 80 బాటిల్స్ ని స్వాధీనం చేసుకున్నారు. మండలంలో బెల్టుషాపులు నిర్వహించి అక్రమంగా మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బి గణేష్ హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తే 9121109444 నెంబర్ కి సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. దాడిలో ఎఎస్ఐలు మూర్తి, సతీష్, పిసిలు పాల్గొన్నారు.

## అరబుపాలెంలో వినాయకుని ప్రతి స్థాపన దినోత్సవం



**మునగపాక,ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్**

మండలం లో అరబుపాలెం గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర బాలవీరుల సేవా సంఘం వినాయకుని ప్రతిష్టాపన దినోత్సవ కార్యక్రమం గురు వారము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి వెండితో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, పెద్దలు విగ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర బాలవీరుల సేవా సంఘం ఆధ్వర్యంలో పెంటకోట రామ్మూర్తి కుమారులు వితరణతో 3000 మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు ఎంపిటిసి సభ్యులు బొడ్డేడ బుజ్జి, గ్రామ ఉపసర్పంచ్ దొడ్డి బుజ్జి, ఆడారి యోగి నాగేశ్వరరావు, పొలిమేర సంగమేశ్వర రావు, కోయిలా చిన్న ఎర్రయ్య నాయుడు, కొయిలాడ పాలు నాయుడు,,ఆడా రి మహేష్, బోడ్డెడ గంగాధరావు, కొయిలాడ గంగాధర్, ఎల్లపు సంతోష్,బొడ్డేడ ఆదినారాయణ, బొడ్డేడ సూరీ అప్పారావు, బొడ్డేడ మోహన్ శ్రీనివాసరావు, బొడ్డేడ రమేష్, కొయ్యలాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ముకుంద పురంలో అన్నదాన కార్యక్రమం

**ఆనందపురం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్**



ఆనందపురం మండలంలో ముకుందపురం మహాశివరాత్రి సందర్భంగా గురువారం శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుమారు 3 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కళింగ గంగరాజు, మాజీ సర్పంచ్ అప్పలరాజు జానకిరామరాజు, ముకుందపురం గ్రామ ప్రజలు పెద్దలు ఆలయ ఉత్సవ కమిటీ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే..



**జలుమూరు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :**

జలుమూరు లో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల క్రియను పరిశీలించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. ఏపీటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి రఘువర్మ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సందర్శించారు. నరసన్నపేట నియోజకవర్గ టిడిపి సోషల్ మీడియా ప్రతినిధి బగ్గు అర్చన సందర్శించారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు మెండ రామారావు, ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ అభ్యర్థికి టిడిపి మద్దతు పలికింది. పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న విజయ గౌరీ తరుపున మండల యుటిఎఫ్ నాయకులు రాము,పురుషోత్తం, హర్షవర్ధన్, రమణ ఉపాధ్యాయులు, పిఆర్టియు తరపున పోటీ చేస్తున్న జి శ్రీనివాస నాయుడు కు మండల పిఆర్టియు నాయకులు డి గణపతి రావు తదితర టీచర్లు టెంట్లు వేసి కూర్చున్నారు. ఎమ్మెల్యే నాలుగు మండలాల ఎమ్మెల్సీ ఎన్నికల వివరాలను కూటమి నాయకులకు, ఏజెంట్లకు అడిగి తెలుసుకున్నారు. నాలుగు మండలాలను సందర్శించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, లింగాల వలస సర్పంచ్ దుంగ స్వామి బాబు, మర్రి వలస సర్పంచ్ బగ్గు గోవిందరావు తదితర నాయకులు ఉన్నారు.

## శ్రీ కనక మహాలక్ష్మి జాతరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుఎం

## - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**చీపురపల్లి , ఫిబ్రవరి27 , మేజర్ న్యూస్ :**

విజయనగరం జిల్లా చీపురుపల్లి పట్టణంలోగల శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర మార్చి 2,3,4 తేదీల్లో జరుగనున్న సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఏర్పాటు చేస్తున్న బందోబస్తు, భద్రత ఏర్పాట్లును విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసుఅధికారులతో కలిసి చీపురుపల్లిలోని శ్రీ కనక మహాలక్ష్మి దేవాలయంను సందర్శించి, భద్రత ఏర్పాట్లును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతరకు మూడు రోజుల్లో సుమారు 4లక్షల మంది భక్తులు వస్తారన్న అంచనా వేస్తున్నామన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా సుమారు 700మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బందోబస్తును ఆరు సెక్టార్లుగా విభజించామన్నారు. ట్రాఫిక్ రెగ్యులేషను, వాహనాల పార్కింగు, మూవింగు పార్టీలు, దేవాలయం వద్ద, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషను, ముఖ్య జంక్షన్ల వద్ద బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, భక్తులను క్యూ లైన్లలో త్వరితగతిన దర్శనాలు అయ్యే విధంగా చూడాలన్నారు. మఫ్టీలో పోలీసులను నియమించి, గొలుసు, జేబు దొంగతనాలు, ఈవ్ టీజింగు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రహదారిపై వ్యాపారాలు పెట్టకుండా చూడాలని, చీపురుపల్లి మూడు రోడ్లు జంక్షన్ నుండి అమ్మవారి ఆలయ ప్రాంగణం వరకు గల మార్గంలో ఎటువంటి వాహనాలు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. కనక మహాలక్ష్మి జాతర కొరకు వచ్చే భక్తుల యొక్క వాహనాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నేరాలను నియంత్రించేందుకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, వాటిని నిరంతరం పరిశీలిస్తూ, బందోబస్తును పర్యవేక్షించేందుకు తాత్కాలిక కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీని అంచనా వేస్తూ, క్రమబద్ధీకరించేందుకు డ్రోన్స్ ను వినియోగిస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, క్యూ లైన్లను పంపేందుకు, తోటపల్లి కాలువ ఉన్న ప్రాంతాల్లో బ్యారికేడ్లును పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, రాజాం సిఐ కే.అశోక్ కుమార్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, చీపురుపల్లి ఎస్ఐ ఎల్.దామోదరరావు, గరివిడి ఎస్ఐ లోకేశ్వరరావు, ఆలయ కమిటీ ఛైర్మన్ మరియు ఇతరకమిటీ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గురువుల ఎన్నిక గుట్టుగా కొనసాగింది

### - నరసన్నపేట నియోజకవర్గంలో94.3%. - ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతం. - ఎన్నికల సరళిని పరిశీలించిన ఎం ఎల్ ఏ.





**నరసన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:**

నరసన్నపేట నియోజకవర్గంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఎనిమిది గంటలకు మొదలైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం నాలుగు గంటలకు ముగిసింది. నియోజకవర్గం మొత్తం ఎమ్మెల్సీ పోలింగ్ 94.3 % గా నమోదయింది. నియోజకవర్గంలో మండలాల వారీగా నరసన్నపేట 192/200, జలుమూరు95/202, పోలాకి86/93, సారవకోట62/66 ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి మద్దతుదారులు ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. నరసన్నపేటలో ఏపీటీఎఫ్, అప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ అభ్యర్థి పి రఘువర్మ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సందర్శించారు. నరసన్నపేట నియోజకవర్గ టిడిపి సోషల్ మీడియా ప్రతినిధి బగ్గు అర్చన సందర్శించారు. యుటిఎఫ్, పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘాల తరపున ప్రత్యేక శిబిరాలు నిర్వహించబడ్డాయి

## ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించాలి.

### - డీ ఈ ఓ అప్పారావు నాయుడు.

**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 28వ తేది అనగా శుక్రవారం అనకాపల్లి జిల్లా పరిధిలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో తప్పనిసరిగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా అన్ని పాఠశాలల్లో సైన్స్ ఎగ్జిబిషన్స్ నిర్వహించాలన్నారు. మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్స్, ప్రిన్సిపాల్స్, భౌతిక, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, అందరూ భాగస్వామ్యులై విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే విధంగా ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. సైన్స్ ల్యాబ్ లో వున్న సామగ్రిని ప్రదర్శించి విద్యార్థులకు పరిచయం చేయాలన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, స్టెమ్ ల్యాబ్, పిఎం శ్రీ పాఠశాలల్లో ఉన్న సామగ్రి ప్రదర్శించాలన్నారు. విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, క్విజ్, పోస్టర్ నిర్వహణ తదితర పోటీలు నిర్వహించాలని, సంబధిత వివరాలను జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయానికి అందజేయాలని ఆదేశించారు. ప్రతి విభాగంలో ప్రథమ బహుమతి పొందినవారిని జిల్లా స్థాయిలో జరుగనున్న పోటీలకు పంపించవలసినదిగా ఆయన తెలియజేశారు.

## ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్



**ఆనందపురం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్**

ఆనందపురం మండలంలో గురువారం నిర్వహించిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ గురువారం సాయంత్రానికి 44 కి 43 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒక్కరు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోలేదని, 30 మంది పురుషులు, 13 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు. పోలింగ్ సందర్భంగా విశాఖ పోలీస్ కమిషనర్ శంకబ్రత భాగ్చి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పగడ్బందీగా పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. పోలింగ్ స్టేషన్ వద్ద మండల తాసిల్దార్ శ్యాం ప్రసాద్, ఆనందపురం సి ఐ వాసు నాయుడు, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


## భారీ అన్న సమారాధన ప్రారంభించిన కోరుకొండ జగదీష్.



**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**

పట్టణంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 31వ ఆరాధన, మహా శివరాత్రి మహోత్సవంలో భాగంగా బుధవారం రాత్రి ఆలయం వద్ద శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గోవింద మాంబ కళ్యాణం జరిగిన సందర్భంగా గురువారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నాయకులు కోరుకొండ జగదీష్ అన్న సమారాధాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు కోసూరి మన్మధరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు కోరుకొండ వెంకటరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి తుంపాల సతీష్, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కామాక్షి కార్పెంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

## 2న మిమ్స్ లో సిఎంఇ- 2025



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల మిమ్స్ లో మార్చి 2న ఐఎస్ఎ స్పాన్సర్ తో న్యూరో అనెస్తీషియా సిఎంఇ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మిమ్స్ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం సిటీ బ్రాంచి, మిమ్స్ అనస్తీషియాలజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. సిఎంఇ- 2025లో దేశం నలుమూలల నుంచి 300 మంది ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు. అనుభజులైన కన్సల్టెంట్ లు ఉపన్యాసాలు అందించనున్నారు. అలాగే ఉపయోగకరమైన చర్చలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమం పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు, అనెస్తీషియా వైద్యులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మిమ్స్ అనెస్తీషియా విభాగం ఆచార్యులు డాక్టర్ కె వెంకటేశ్వరరావు, డాక్టర్ సరోజ్, డాక్టర్ కృష్ణ చైతన్య, సిటీ బ్రాంచి కన్సల్టెంట్స్ డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్, డాక్టర్ రామారావు, డాక్టర్ దుర్గాప్రసాద్ జాతీయ, రాష్ట్ర ఐఎస్ఎ సంస్థలతో సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## అనకాపల్లిలో ఎమ్మెల్సీ ఎలక్షన్ ఓటింగ్ ను పరిశీలించిన జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ

**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :**

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనకాపల్లిలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ వద్ద జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓటర్ స్లిప్పుల కౌంటర్ వద్దకు వచ్చిన ఉపాధ్యాయ ఓటర్లకు ఎప్పుడు అందజేసి ఓటింగ్ సరళని పరిశీలిస్తూ కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం నీలబాబు పలువురు టిడిపి జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్



**భీమునిపట్నం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :**

భీమిలి -123 పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మొత్తం 261 ఓట్లు గాను 241 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 147 మంది, మహిళలు 94 మంది వున్నారు. 92.3 శాతం ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాన్ని విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంక బ్రత్ బాచ్చి, భీమిలి మండల తాహసీల్దార్ రామారావు సందర్శించారు.

## పలాస లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ల ఎన్నిక.

### -డివిజన్ లో 1061 ఓట్లు పోలింగ్.



**పలాస,ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్.**

పలాస లో గురువారం నిర్వహించిన ఎమ్మెల్సీల ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి.పలాస డివిజన్ పరిధిలో నందిగాం నుంచి ఇచ్చాపురం వరకు ఎనిమిది మండలాల పరిధిలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో 1104 ఓట్లుకు గానూ 1061 ఓట్లు పోలయ్యాయి.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.పలాస మండలానికి సంభందించి 280 ఓట్లకు గాను 273 ఓట్లు పోలింగ్ జరిగి 96.8 శాతంగా నమోదు అయ్యింది.మందస మండలానికి సంభందించి 178 ఓట్లకు గాను 174 ఓట్లు పోలింగ్ జరిగి 93.8 శాతంగా నిలిచింది. కంచిలి మండలానికి సంభందించి 89 ఓట్లకు గాను 83 ఓట్లు పోలింగ్ జరిగి 94.4 శాతం గాను,ఇచ్చాపురం మండలంలో 111 ఓట్లకు గాను 104 పోలింగ్ జరిగి 91.5 శాతం గాను, కవిటి మండలంలో 94 ఓట్లకు గాను 85 ఓట్లు పోలింగ్ జరిగి 97.7 శాతం గాను, సొంపేట మండలంలో 176 ఓట్లకు గాను 172 ఓట్లు పొలింగ్ జరిగి 89.7 శాతం గాను, వజ్రపుకొత్తూరు మండలంలో 78 ఓట్లకు గాను 76 ఓట్లు పోలింగ్ జరిగి 90.8 శాతంగా, నందిగాం మండలంలో 98 ఓట్లకు గాను 94 ఓట్లు పాలింగ్ జరిగి 90 శాతంగా నమోదు చేసుకుంది.ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభందించి పలాస మండలంలో పలాస జూనియర్ కళాశాల వద్ద ఉదయం 9 గంటలకే పోలింగ్ ప్రారంభమైంది.మొత్తం పది మంది అభ్యర్థులు బరిలో ఉండగా ఎపిటిఎఫ్ అభ్యర్థి పాలకపాటి రఘువర్మకు మద్దతుగా కూటమి నాయకులు ప్రచార శిబిరం ఏర్పాటు చేయగా పిఆర్టియు అభ్యర్థి గాదె శ్రీనివాసుల నాయుడుకు మద్దతుగా ప్రచార శిబిరం, పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరికి మద్దతుగా యుటిఎఫ్ ఉపాధ్యాయులు ప్రచార శిభిరాలను ఏర్పాటు చేశారు.ఆర్డీఓ జి.వెంకటేష్,తాహిసిల్దార్ టి.కళ్యాణ చక్రవర్తిలు పోలింగ్ తీరును పరిశీలించారు. పోలింగ్ కు సంభందించి కాశీబుగ్గ సిఐ పి, సూర్యనారాయణ ఆధ్వర్యంలో గట్టి పాలీసు బందోబస్తు నిర్వహించారు.రఘువర్మకు మద్దతుగా కూటమి నాయకులు వెంకన్నచౌదరి,వజ్జ.బాబూరావు,లొడగల కామేశ్వరరావు,చౌదరి బాబ్జి,దువ్వాడ శ్రీకాంత్, రవిశంకర్ గుప్తా,మలిపెద్ది నరేంద్ర కుమార్ (చిన్ని)ఎన్నికల పరిశీలకులు రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటింగ్ సరళని పరిశీలించిన ఎంపీ కలిసెట్టి







**రామభద్రపురం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో గురువారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి 81 ఓటర్ల గాను డబ్ల్యూ 77 ఓట్లు పోలయ్యే వీరులు 53 మంది మహిళా ఓటర్లు 24 మంది మహిళలు ఓటర్లు వినియోగించుకున్నారు నలుగురు ఓటర్లు వినియోగించుకోలేదు ఉదయం 10 గంటల వరకు మందకొ డీగా సాగిన పోలింగ్ తరువాత పుంజుకుంది ఎన్నికల అధికారి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి విజయనగరం పార్లమెంటు సభ్యులు కలి శెట్టి అప్పలనాయుడు రఘువర్మ కు మద్దతుగా ఉన్న టెంట్ కు వచ్చి ఉపాధ్యాయులను తెలుగుదేశం నాయకులను కలిసి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు అలాగే బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి కూడా పోలింగ్ కేంద్రానికి వచ్చి పరిశీలించారు బొబ్బిలి రూరల్ సీఐ కే నారాయణ రావుఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ వెలమల ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీసు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు తాసిల్దార్ ఆకుల సులోచన రాణి ఎప్పటికప్పుడు పోలింగ్ సరళిని పరిశీలించారు అయితే టిడిపి బలపరిచిన రఘువర్మ మద్దతు దారులు ఏ పి టి ఎఫ్ బలపరిచిన గాదె శ్రీనివాస నాయుడు వర్గంతో మరొక అభ్యర్థి కే విజయ్ గౌరి కి మద్దతుగా పోలింగ్ కేంద్రం ఎదుట శిబిరాలు నిర్వహించి మద్దతు తెలిపారు

## డుంబ్రిగుడలో 93శాతం పోలింగ్.



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:-**

మండల కేంద్రం డుంబ్రిగుడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన పోలింగ్ 93శాతం నమోదయ్యింది. 76మంది ఓటర్లకుగాను 71మంది ఓటును వినియోగించుకున్నారు. 51మంది ఉపాధ్యాయులు, 20మంది ఉపాధ్యాయినిలు ఓటును వినియోగించుకున్నారు. స్థానిక ఎస్సై పాపినాయుడు నేతృత్వాన గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయం

### -దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం -అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు





**గరుగుబిల్లి, ఫిబ్రవరి27, మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్య క్రమాలు జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్ర భాతసేవ, కాకడహారతి, తదితరపూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు,అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకా రాలతో పలు పూజా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. ఈమేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద%శీ%ను అంద జేయడం జరిగిందని తెలి పారు. అన్నసమారాధన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాద%శీ%ను స్వీకరించారు.

## పారిశుధ్య నిర్వహణ లోపం..

### - మాకివలసలో నిండిన డ్రైనేజీలు. - వీధిలోకి మురుగునీరు, దుర్గంధ భరితవాసన.

**నరసన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :**



నరసన్నపేట మండలం మాకివలస గ్రామం గుండం వీధి ప్రాంతంలో మురికి కాలువ చెత్తాచెదారము నిండిపోవడంతో భరించలేని దుర్గంధంతో కూడిన వాసన వెలువడుతుందని, మురికి నీరు వీధిలోకి చేరుతుందని, గత ఐదు నెలల నుండి పారిశుధ్య నిర్వహణ లోపం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని, పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని, గ్రామంలో పారిశుద్ధ్యం కొరవడిందని, పంచాయితీ పెద్దలు దృష్టి సారించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని స్థానిక టిడిపి నాయకులు శిమ్మ చంద్రశేఖర రావు, మాజీ సర్పంచ్ యాళ్ల వేణుగోపాలరావు , తండ్యాల అప్పలనాయుడు, పేకల నిరంజన్ తెలియజేశారు.

## అమ్మవారి దర్శనానికి పాసలు వుండవు

**చీపురుపల్లి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:**



కనక మహాలక్ష్మి అమ్మవారి మూడురోజుల పాటు జరగనున్న జాతరలో ఈ ఏడాది ఉచిత దర్శన పాసులు ఇవ్వలేదని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో బి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆయన గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. భక్తుల సౌకర్యార్థం రూ. పది. 20, రూ .50, వంద రూపాయలు కేటగిరీలలో అమ్మవారి దర్శనం టికెట్లను అమ్ముతున్నామన్నారు. ఆలయ ఆదాయాన్ని పెంపుదల దృష్టిలో పెట్టుకొని భక్తులకు అందుబాటులో ధరలను నిర్ణయించామన్నారు. వీఐపీల దర్శనార్థం ప్రత్యేక క్యూలైన్ మాత్రమే ఏర్పాటు చేస్తున్నామన్నారు. మిగిలిన క్యూ లైన్ లకు టికెట్ ధరలను నిర్ణయించి బారికేడ్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా అధికారుల ఆదేశాల మేరకు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అత్యవసర వైద్య సేవలు అందజేయుట కొరకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులకు త్రాగునీరు ఇబ్బందులు లేకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో త్రాగునీటిని భక్తులకు అందుబాటులో ఉంచామన్నారు. మార్కెట్ల వద్ద క్యూ లైన్ లో తొక్కిసలాట జరగకుండా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. మార్చి రెండు, మూడు, నాలుగు తేదీలలో భక్తులంతా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని ఈ సందర్భంగా ఈవో శ్రీనివాసరావు కోరారు.

## వీధిలోకి ఆసుపత్రి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు.

### - త్రాగునీటి జలాలు కలుషితమవుతున్నాయి. - దుర్గంధ భరిత వాసనభరించలేకపోతున్నాం. - అధికారులు స్పందించండి వీధివాసుల వినతి.






**నరసన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట పట్టణంలోని కోవెల వీధి ప్రాంతానికి చెందిన స్థానిక ప్రజలు ఆసుపత్రి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు తమ వీధిలోకి చేరి దుర్గంధ భరితంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి సెప్టిక్ ట్యాంక్ గోడ నుండి లీక్ అయిన వ్యర్థాలు వీధి పరిసరాల్లో చేరుతున్నాయి. దీంతో ఈ ప్రాంతమంతా దుర్గంధ భరితంగా మారుతున్నాయని, ఆసుపత్రి అధికారులకు, గ్రామపంచాయతీ అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు, జిల్లాస్థాయి అధికారులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఈదుర్గంధ భరితమైన వ్యర్థాలు సమీప త్రాగునీటి బావుల్లోను చేరుతున్నాయని, దీంతో అనేక వ్యాధులకు గురవుతున్నామని, వాసన భరించలేకపోతున్నామని స్థానిక వీధివాసులు రమేష్, సింహాచలం, నాగేష్, హరికృష్ణ,శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు వీధి పరిసరాలలోకి రాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## అక్రమ ఇసుకను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

**పాచిపెంట, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**



మండలంలో గురువు నాయుడుపేట గ్రామం సమీపంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను గురువారం సాయంత్రం రెవెన్యూ అధికారులు సీజ్ చేసినట్లు స్థానిక తాసిల్దార్ బి రవి విలేకరులకు తెలియజేశారు. ఎమ్మార్వో బి రవి తెలియజేసిన వివరాల ప్రకారం పాంచాలి గ్రామానికి చెందిన కేదారుపు పోలి నాయుడు అను వ్యక్తి పాంచాలి గ్రామం నుండి ఇసుకను అక్రమంగా తరలించి గురువు నాయుడుపేట గ్రామం సమీపంలో అక్రమంగా ఇసుకను నిల్వ చేసి స్టాక్ పాయింట్ గా పెట్టి విశాఖపట్నం తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఆ సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేయడం జరిగిందని తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సదరు వ్యక్తిపై పాచిపెంట స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## అమ్మవారి యాత్రకు 700 మందితో పటిష్ట బందోబస్తు: ఎస్పీ వకుల్ జిందల్

**చీపురుపల్లి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:**



ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి యాత్రకు 700 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్టు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. యాత్ర బందోబస్తు ఏర్పాట్లను ఆయన క్షేత్ర స్థాయిలో గురువారం పరిశీలించారు. భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు డ్రోన్ లు వినియోగించనున్నట్టు చెప్పారు. మూడురోజుల పాటు జరగనున్న యాత్రకు సుమారు నాలుగు లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేశామని చెప్పారు. దానికి అనుగుణంగా 700 మంది సిబ్బందితో ఆరు సెక్టర్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ట్రాఫిక్ రెగ్యులేషను, వాహనాల పార్కింగు, మూవింగు పార్టీలు, దేవాలయం వద్ద, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషను, ముఖ్య జంక్షన్ల వద్ద బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, భక్తులను క్యూ లైన్లలో త్వరితగతినదర్శనాలు అయ్యే విధంగా చూడాలన్నారు. మఫ్టీలో పోలీసులను నియమించి, గొలుసు, జేబు దొంగతనాలు, ఈవ్ టీజింగు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. రహదారిపై వ్యాపారాలు పెట్టకుండా చూడాలని, చీపురుపల్లి మూడు రోడ్లు జంక్షన్ నుండి అమ్మవారి ఆలయ ప్రాంగణం వరకు గల మార్గంలో ఎటువంటి వాహనాలు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. జాతర కొరకు వచ్చే భక్తులయొక్క వాహనాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నేరాలను నియంత్రించేందుకు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, వాటిని నిరంతరం పరిశీలిస్తూ, బందోబస్తును పర్యవేక్షించేందుకు తాత్కాలిక కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీని అంచనా వేస్తూ, క్రమబద్ధీకరించేందుకు డ్రోన్స్ ను వినియోగిస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, క్యూ లైన్లను పంపేందుకు, తోటపల్లి కాలువ ఉన్న ప్రాంతాల్లో బ్యారికేడ్లును పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘువులు, రాజాం సిఐ కే.అశోక్ కుమార్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, చీపురుపల్లి ఎస్ఐ ఎల్.దామోదరరావు, గరివిడి ఎస్ఐ లోకేశ్వరరావు, ఆలయ కమిటీ నిర్వాహకులు గవిడి నాగరాజు,కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 93 శాతం ఓటింగ్ నమోదు.



దుంబ్రిగుడ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:-

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ లో మండలంలో 93 శాతం ఓటింగ్ నమోదు అయింది. 76 ఓట్ల గాను 71 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పిడిఎఫ్ అభ్యర్థి తరపున యూట్యూబ్ ప్రత్యక్ష సంఘం వివిధ ప్రజాసంఘాల నాయకులు శిబిరం ఏర్పాటు చేసుకుని ఓటర్లకు ఓటర్ స్లిప్పులను అందించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసులు పగడ్బందీ చర్యలు ఏర్పాటు చేశారు. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ ఎస్ దొన్ను దొర మండల కేంద్రంలో సందర్శించి కూటమి అభ్యర్థులు ఏర్పాటు చేసిన శిబిరంలో పాల్గొని ఓటు నమోదు ఏవిధంగా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. మరి ఎవరున్నారు ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగింది.

## 47 కేజీల గంజాయితో పట్టుబడిన ఆరుగురు నిందితులు అరెస్ట్.



శ్రీకాకుళం/ఇచ్చాపురం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:

ఫిబ్రవరి 26 తేది మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇచ్చాపురం మండలం, ఇచ్చాపురం రైల్వే స్టేషను వద్ద అక్రమ గంజాయితో పట్టుబడిన ఆరుగురిని నిందితులను ఇచ్చాపురం టౌన్ పోలీసు స్టేషను ఎస్సై, సిబ్బంది అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 47.480 కేజీల గంజాయిని మరియు ఏడు సెల్ ఫోన్లు ఇచ్చాపురం టౌన్ పోలీసు వారు స్వాధీనం చేసుకొని సదరు విషయంపై కేసు నమోదు చేసి ఆరుగురిని నిందితులను అరెస్టు చేయడం జరిగినదని, ఇచ్చాపురం సర్కిల్ కార్యాలయం లో నిర్వహించిన పత్రిక సమావేశంలో కేసు వివరాలను కాశీబుగ్గ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వివి అప్పారావు కేసు పూర్వపరాలను తెలియజేశారు.

## ఇంటిపన్ను బకాయి వసూళ్ళు వేగవంతం చేయాలి

**-కార్యదర్శులకు దిశ నిర్దేశం చేసిన డి ఎల్ పి ఓ నాగభూషణరావు - ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం**



గరుగుబిల్లి, ఫిబ్రవరి27, మేజర్ న్యూస్:

గ్రామపంచాయతీల్లో ఇంటి పన్ను బకాయి వసూళ్ళు గ్రామ పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందని పార్వతీ పురం మన్యం జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి ఎం నాగభూ షణరావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం గ్రామపంచాయతీ కార్య దర్శులతో సమావేశం నిర్వహించా రు. ఈసందర్భంగా డి ఎల్ పి ఓ నాగభూషణరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా ఇంటి పన్ను బకాయిలు వసూళ్లకు సంబం ధించి లక్ష్యాలను నిర్దేశించడం జరు గుతుందన్నారు. ఈమేరకు నిర్దేశిం చిన లక్ష్యాలను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు అధిగ మించాల్సి ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను బకాయిలు వసూళ్లు శతశాతం చేపట్టాల్సి ఉందన్నారు. గ్రామ సచివాలయాలు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో మండ ల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు చింతల వెంకట కురిమినాయుడు, సూరు శ్రీనివాసరావు, తిరుపతి భాస్కరరావు, బంటు అప్పారావు, రంభ శశి భూషణరావు, బలగ వెంకటసాయికృష్ణ , బొంతల వైకుంఠ రావు, అడ్డూరి లలితకుమారి, అల్లు రమేష్, దత్తి సురేష్ కుమార్ , తది తరులు పాల్గొన్నారు.

## కోలాటం బృందంను అభినందించిన కూర్మినాయుడు

**-శివరాత్రి సందర్భంగా నాగూరులో కోలాటం ప్రదర్శన -కోలాటం బృందమును అభినం దించిన కేతిరెడ్డి బ్రదర్స్ -శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కూర్మినాయుడు, అచ్యుతరావులు...**



గరుగుబిల్లి,ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్:

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నాగూరు గ్రామములోని శ్రీచంద్రశేఖర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి ప్రత్యేక పూజ కార్య క్రమాలు నిర్వహించారు. మహా శివ రాత్రి ఉత్సవాలలో భాగముగా బుధ వారం రాత్రి శ్రీస్వామివారి తిరువీధి మహోత్సవమును ఘనంగా నిర్వ హించారు. శ్రీస్వామివారి తిరువీధి సందర్భంగా కోలాటం బృందం సభ్యు లు కోలాటమును ప్రదర్శించారు. కోలాటం బృందంను శ్రీచంద్రశేఖర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కేతి రెడ్డి కూర్మినాయుడు, గ్రామ పంచా యతీ సర్పంచ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుతరావుతో పాటు, బొత్స అప్పలనాయుడు, అభినందించా రు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్

**-పోలింగ్ కేంద్రంను పరిశీలించిన సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ - ఓటు హక్కును వినియోగించుకున్న 95 మంది ఉపాధ్యాయ ఓటర్లు - పోలింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు... తహసిల్దార్ పి బాల**



గరుగుబిల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికకు సంబంధించి గురువారం నిర్వహిం చిన పోలింగ్ ప్రశాంతంగా ముగి సింది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయ ఓట ర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పరిశీలించారు. ఈసంద ర్భంగా మండల తహసిల్దార్ పి బాలను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధముగా మండలానికి సంబంధించి 105 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 95 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సరలిని తహసిల్దార్ పి బాల ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేశారు. మండల ఉపతహసిల్దార్ బూరాడ సుందరరావు, రెవెన్యూ పరిశీలకులు ఎస్ ఎస్ జి ప్రసాదరావు, జూనియర్ సహాయకులు గులిపల్లి తేజేశ్వర రావు, గ్రామ రెవెన్యూ అధికారులు ఉద్దవోలు కరుణకుమార్, అల్లువాడ బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నా రు.

## రేషన్ కార్డు లుదారులంతా తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలి రికార్డు స్థాయిలోధాన్యం బిల్లులు చెల్లింపు జిల్లా పౌరసరఫరాల అధికారి మధుసూదన్



రామభద్రపురం మేజర్ న్యూస్

జిల్లాలో ఉన్న రేషన్ కార్డ్ దారులంతా తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని జిల్లా పౌరసరఫలాధికారి కే మధుసూదన్ రావు కోరారు మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీనివల్ల డెత్ లు మైగేషన్ వో లర్డర్స్ గుర్తుంచి వచ్చిన అన్నారు అలాగే ఏడాది మూడు లక్షల 30000వే లు ధాన్యం రైతు నుంచి సేకరించామని దీనికోసం 160 మిల్లులనుఏర్పాటు చేశామని తెలిపారు అయితే ఎన్నాడులేని విధంగా జిల్లాలో దానిఇచ్చిన రైతులందరికీ 24 గంటల్లో డబ్బులుచెల్లించామనిరుతెలిపారు దీనిపై అధికారులు కూడా ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు అలాగే జిల్లాలో ఐదు లక్షల 71 వేల7 74 రేషన్ కార్డుదారులు ఉన్నారని తెలిపారు పూర్తి వెరిఫికేషన్ చేసిన తర్వాత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడానికి చర్యలుచేపడుతుందని తెలిపారు అలాగే ఐదు లక్షల 2,,406మందికి దీపం దీపం పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ మంజూరు లక్ష్యంగా పెట్టుకున్నామని ఇప్పటివరకు నాలుగు లక్షల మందికి సబ్సిడీ విడుదల చేశామని తెలిపారు నవంబర్ నుంచి మార్చి వరకు మొదటి విడత ఉచిత గ్యాస్ వినియోగించుకోవస్న్లి ని కోరారు అలాగే దీపం పథకం కింద 2 ఏప్రిల్ నుంచి జూన్ వరకు మంజూరు చేస్తామని తెలిపారు జిల్లాలో రేషన్అక్రమ బియ్యము రవాణా అడ్డుకట్ట వేయడానికి అన్ని తిరిగిలు తీసుకుంటామని అన్నారు ఇటీవల కాలంలో ఒరిస్సాకు రేషన్ బియ్యం అక్రమ తరలిపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని నేను నిరోధించడానికి చర్యలు తీసుకోవాలని రామభద్రపురం తాసిల్దార్ ఆకుల సులోచన రాణి ఎస్సై వెలమల ప్రసాదరావుకు సూచించారు

## ఖాళీ స్థలంలో చెత్త వేసిన యజమాని పై అపరాధ రుసుం విధించండి:

**-మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి**

బొబ్బిలి ఫిబ్రవరి 27: మేజర్ న్యూస్:



బొబ్బిలి పట్టణ ప్రాంతాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాలలో చెత్త వేసిన యజమాని పై అపరాధ రుసుం విధించాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి గారి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా గురువారం శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ లతో వెలమ వారి వీధి, మెహర్ కాలనీ మరియు రాజా కాలేజీ రోడ్డు నందు పర్యటించారు. అనంతరం వెలమవారి వీధిలో కాలువలలో సిల్ట్ తొలగించాలని, రోడ్లపై ఉన్న చెత్తలను తొలగించాలని, గార్బేజ్ వలనరబుల్ పాయింట్లను క్లియర్ చేయించాలని తెలియజేశారు. ఖాళీ స్థలంలలో చెత్తలు వేయకుండా చూడాలని మరియు స్థలం యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రాజా కాలేజీ గ్రౌండ్ లో చెత్తలను వేస్తున్న వారిని గుర్తించి వారికి జరిమానాలు విధించాలని తెలియజేశారు.

## పి ఆర్ వి డి 1ఫోటో నీ వార్త వాడగలరు

**-పరవాడలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పంచకర్ల టిడిపి ఇంచార్జ్ గండి బాబ్జి**



పరవాడ, ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ కు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, పెందుర్తి టిడిపి ఇంచార్జ్ గండి బాబ్జి తదితరులు గురువారం పరవాడలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సందర్శించారు ఈ సందర్భంగా కోటమ్మ ప్రభుత్వానికి మద్దతిస్తున్న ఉపాధ్యాయులతో మాట్లాడి స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద ఉపాధ్యాయ ఒటర్ స్లిప్పులను పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. పరవాడ పోలింగ్ బూత్ వద్ద కూటమి ఏర్పాటుచేసిన కౌంటర్లో జనసేన పార్టీ నాయకులు పంచకర్ల ప్రసాద్ ,పరవాడ మాజీ ఎంపీపీలు పైల జగన్నాధ రావు,మాసవరపు అప్పలనాయుడు , టిడిపి నాయకులు కన్నూరు వెంకటరమణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , పరవాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా , రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు , పరవాడ పెద్దచెరువు ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు.

## పిసిఎంఎ ఎన్నికలకు 8 నామినేషన్లు దాఖలు.



పలాస,ఫిభ్రవరి 27, మేజర్ న్యూస్.

పలాస పిసిఎంఎ (పలాస క్యాష్యు మ్యానిఫేక్చరర్స్ అసోసియేషన్) ఎన్నికలకు సంభందించి నోటిఫికేషన్ ఇవ్వగా గురువారం నామినేషన్ పక్రియ పూర్తయినప్పటికి 8 మంది సభ్యులు మాత్రమే నామినేషన్ వేశారని గ ఎన్నికల కమిటీ తెలిపింది. మార్చి 4వ తేది నిర్వహించే ఎన్నికలుకు నామినేషన్ దాఖలకు ఫిబ్రవరి 25,26,27 తేదిలుగా నిర్ణయించారు. బుధవారం నలుగురు సభ్యులు నామినేషన్ దాఖలు చేయగా, గురువారం మరో నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో మొత్తం 8 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లయింది. వీరిలో అధ్యక్ష పదవికి మల్లా శ్రీనివాసరావు,మల్లా సురేష్ , కార్యదర్శిగా టంకాల రవిశంకరుప్తా, కె.వి.శివక్రిష్ణలు,కోశాధికారి కోసం చుందూరు మహేశ్వరరావు, సిందిరి సతీష్ కుమార్, మల్లా సంతోష్ కుమార్ లు నామినేషన్లు దాఖలు చేయగా ఎన్నిక కమిటి సభ్యులు బెల్లాల నారాయణరావు,తర్లాన రమేష్ కుమార్,మల్లా భాస్కరరావులు వీరి వద్ద నుంచి నామినేషన్లు స్వీకరించారు. శుక్రవారం నామినేషన్లు స్ర్యూటినీ,తిరస్కరణకు అనంతరం మార్చి 4వ తేదిన ఎన్నికలు నిర్వహించనున్నారు.

# స్వంచ్ఛంద సంస్థల సేవలు అభినంద నీయం ..నగర. మేయర్. ..

ఫిబ్రవరి,27, మేజర్ న్యూస్:



ప్రపంచ స్వచ్ఛంద సంస్థల దినోత్సవ వేడుకలు ఘనంగా గురువారము ఉదయం విశాఖ పౌర గ్రంధాలయము హాలు లో వైజాగ్ ఎన్ జి.ఓ.ఫోరమ్ ఆధ్వర్యం లో నిర్వహించ్చారు .సీనియర్ ఎన్ జి.ఓ.నరవ ప్రకాశ రావు అధ్యక్షత వహించ్చారు నగర మేయర్ ముఖ్య అతిది గా.పాల్గొన గా గౌరవ అ తి ది గా ఆచార్య వి.బలమోహన దాస్ పాల్గొన్నారు తొలుత మేయర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు ఆమె మాటలాడుతూ విశాఖ లో గల స్వంచ్ఛంద సంస్థలు కోవిడ్ కాలం లోను తరువాత అందించిన సేవలు మరువ లేని వని .ప్లాస్టిక్ వాడకం నిర్మూలన లో.ను మొక్కలు నాటడం లోను పేదరిక నిర్మూలన కార్యక్రమం లోను స్వచ్ఛంద సంస్థలు జి.వి.ఎం.సి.తో కలసి పని చేయడం అభినంద నీయమని అన్నారు త్వర లో వారి తో సమావేశంఏర్పాటు చేసి ప్రణాళికలు రూపకల్పన చేస్తామని నగర అభివృద్ధి కార్యక్రమమల లో వారి ని భాగస్వాములను చేస్తామని అన్నారు ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించ్చారు.విశాలాక్షి..ప్రగ్నాన్ కుమార్. డేవిడ్ రాజు నరవ ప్రకాశ రావు తదితరులు ఉన్నారు ఆచార్య వి.బాల మోహన్ దాస్ అభినందనలు తెలుపుతూ ఇష్టపడి చేసే సేవ నిజమైనదని వారిని గుర్తించి సత్కరించ వలసిన బాధ్యత ప్రభుత్వమ్ పై ఉన్నదని అన్నారు తరువాత నగర మేయర్ ను సత్కరించారు ఈ.కార్యక్రమం లో సు మారు 75.మంది పాల్గొని వారి వారి అనుభవాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో దాత్రి సంస్థ అధినేత విశాలాక్షి..డేవిడ్ రాజు...ప్రజ్ఞాన కుమార్ ..వాసు...దిలీప్ ..తదితరులు పాల్గొన్నారు.







## గంజాయి కేసులో ముద్దాయి కి 10 సం.,లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.1,00,000/- జరిమానా విధించిన, విశాఖపట్నం ఎం.ఎస్.జె కోర్టు కం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు. అనకాపల్లి జిల్లా పోలీసు

**-ముద్దాయి: గజ్జి సత్తిబాబు తండ్రి అప్పలరాజు ,వయస్సు 40 సం,పోలవరం గ్రామం ,చీడిగుమ్మల పంచాయతీ,గొలుగొండ మండలం,అనకాపల్లి జిల్లా. - గంజాయి కేసులో ముద్దాయి కి10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియురూ1-00-000 జరీనామా విధించిన కోర్టు**

**గొలుగొండ మండలం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్**

గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడు గజ్జి సత్తిబాబు చేసిన నేరాన్ని విచారించి ఎం ఎస్ జే కోర్టు, విశాఖపట్నం వారు పై తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్., తెలిపారు.ఈ కేసును గౌరవనీయులైన జిల్లా ఎస్పీ గారి ఆధ్వర్యంలో విచారణ జరపడం అయినది. తదుపరి విచారణ పూర్తయిన తర్వాత విశాఖపట్నం ఎం.ఎస్.జె కోర్టు కం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు న్యాయమూర్తి శ్రీ ఎం.వెంకటరమణ గారు ముద్దాయి అయిన గజ్జి సత్తిబాబు కు 10 సం.,లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.1,00,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని, జరిమానా రూ.1,00,000/- కట్టని ఎడల మరో 6 నెలలు సాధారణ జైలు శిక్ష విధించనున్నట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో పి.పి గ్రేడ్ వన్ జి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ రావు గారు వారి వాదనలు సమర్థిస్తూ గౌరవ కోర్టు ఈ తీర్పును వెల్లడించడం జరిగిందన్నారు.అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్., గారు దర్యాప్తు అధికారి అప్పటి ఎస్సై ఎన్. జోగారావు మరియు వాదనలు వినిపించిన పి.పి గ్రేడ్ వన్ జి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ రావు గారిని గొలుగొండ పోలీస్ సిబ్బందిని మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది కి, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించారు.

## జిల్లాలోని ప్రశాంతంగా ముగిసిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి(ఎమ్మెల్సీ) ఎన్నికలు

**-జిల్లాలోని 31 పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత. -జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి..**



**శ్రీకాకుళంటౌన్,ఫిబ్రవరి,27, మేజర్ న్యూస్:**

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గం ఎన్నికలు ముగుసాయని జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి తెలిపారు.జిల్లాలోని 31 పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య సజావుగా, ప్రశాంతయుతంగా, పారదర్శకంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయానికి పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టి సంబంధిత డీఎస్పీలు నిరంతరం పర్యవేక్షణలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ జరిగాయి. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయినప్పటి నుంచి తుది పోలింగ్ ముగేసేంతవరకు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు విధుల్లో ఉన్న ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రశాంతంగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. ఎన్టీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల పోలింగును జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి కలిసి సందర్శించి,ఓటర్లుతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల సరళని, భద్రతాపరమైన అంశాలను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్, ఎస్పి పరిశీలించారు.అనంతరం ఎచ్చెర్ల నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సందర్శించి, ఎన్నికల సరళి,భద్రతపరమైన అంశాలు పై ఆరా తీశారు. సెక్షన్ 144 అమలుతో పోలింగ్ కేంద్రాల 200 మీటర్లు లోపల పరిధిలో ఓటరు మినహా ఇతరులు ఎవరు లోపల ఉండకుండా,రాజకీయ పార్టీలకి సంబంధించిన ఎటువంటి టెంటులు,స్టాల్స్ ఏర్పాటు చేయకుండా, ఓటర్లను ప్రలోభ పెట్టకుండా , ఓటర్లకు ఇచ్చే స్లిప్స్ పై పార్టీలకు సంబంధించిన ఎటువంటి రంగులు,గుర్తులు, చిహ్నాలు లేకుండా చర్యలు చేపట్టే, ఓటర్లు ప్రశాంతంగా ఓటు వినియోగించుకునే విధంగా విధులు నిర్వర్తించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుండేవారు.జిల్లా కేంద్రంతో పాటు ఇతర ముఖ్య పట్టణాల్లో రిజర్వ్ పోలీస్ పార్టీ,స్ట్రైకింగ్ ఫోర్సును అందుబాటులో ఉంచుకొని ఎక్కడైనా సమస్యను తలెత్తినట్లయితే తక్షణమే సదురు ప్రదేశానికి చేరుకొని సమస్యను పరిష్కారం దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది.31 పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగు ముగిసిన అనంతరం ఎన్నికల సామాగ్రి, బ్యాలట్ బాక్సులను సురక్షితంగా విశాఖపట్నం లోని ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరిచేందుకు పట్టిష్టమైన జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల ఎస్కార్ట్ సహకారంతో తరలించే విధంగా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## గంజాయి కేసులో ముద్దాయి కి10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియురూ1-00-000 జరీనామా విధించిన ఎం ఎస్.జె కోర్టు



**గొలుగొండ మండలం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్**

గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడు గజ్జి సత్తిబాబు చేసిన నేరాన్ని విచారించి ఎం ఎస్ జే కోర్టు, విశాఖపట్నం వారు పై తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్., తెలిపారు.ఈ కేసును గౌరవనీయులైన జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ జరపడం అయినది. తదుపరి విచారణ పూర్తయిన తర్వాత విశాఖపట్నం ఎం.ఎస్.జె కోర్టు కం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు న్యాయమూర్తి శ్రీ ఎం.వెంకటరమణ ముద్దాయి అయిన గజ్జి సత్తిబాబు కు 10 సం.,లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.1,00,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని, జరిమానా రూ.1,00,000/- కట్టని ఎడల మరో 6 నెలలు సాధారణ జైలు శిక్ష విధించనున్నట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో పి.పి గ్రేడ్ వన్ జి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ రావు వారి వాదనలు సమర్థిస్తూ గౌరవ కోర్టు ఈ తీర్పును వెల్లడించడం జరిగిందన్నారు.అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్., దర్యాప్తు అధికారి అప్పటి ఎస్సై ఎన్. జోగారావు మరియు వాదనలు వినిపించిన పి.పి గ్రేడ్ వన్ జి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ రావుని గొలుగొండ పోలీస్ సిబ్బందిని మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది కి, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు..

## -జిల్లాలో 93.74 శాతం పోలింగ్ నమోదు-జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్





**పార్వతీపురం,ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :**

జిల్లావ్యాప్తంగా జరిగిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలో 93.74 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. అన్ని కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, జిల్లా, పోలీస్ యంత్రాంగం చేసిన కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని పోలింగ్ అనంతరం గురువారం కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 2,333 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా, అందులో 1,574 మంది పురుషులు, 759 మహిళా ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. ఉదయం 10.00 గం.ల నాటికి 15.39 పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 12.00గం.లకు 60.65 శాతం, 2.00గం.లకు 85.60, సాయంత్రం 4.00గం.ల సమయానికి 1474 మంది పురుషులు, 713 మంది మహిళలు వెరసి 2,187 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చెప్పారు. దీంతో జిల్లాలో 93.74 శాతం పోలింగ్ నమోదయినట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రిసీడింగ్ , అసిస్టెంట్ ప్రిసీడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, సెక్టోరియల్ అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించారని, వారందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. 15 పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు వచ్చిన వెంటనే విశాఖపట్నం కలెక్టరేట్ కార్యాలయంలోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి పంపడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.





## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల...

**- ఉర్లాం ఉప కేంద్ర పరిధిలో ఉదయం 9 నుంచి 2 వరకు. - శ్రీదేవి నగర్ ప్రాంతంలో ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు. - వినియోగదారులు సహకరించాలి. - విద్యుత్ శాఖ అధికారుల విజ్ఞప్తి.**

**నరసన్నపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :**



నరసన్నపేట మండలం ఉర్లాం33/11కెవి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని వినియోగదారులకు శుక్రవారం ఫీడర్ పై మరమ్మత్తులు, చెట్లు కొమ్మలు తొలిగించుట నిమిత్తం ఉర్లాం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో అన్ని గ్రామాలకు ఉదయం గం. 09:00 ని. నుండి మధ్యాహ్నం గం.02:00 ల వరకు విద్యుత్ సరఫరా, నిలుపవేయబడునని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి . శంకర రావు ఒక ప్రకటనలో తెలియజేశారు . నరసన్నపేట పట్టణ పరిధిలో ::: నరసన్నపేట పట్టణంలోని శ్రీదేవి నగర్ ప్రాంతం, సౌభాగ్య లక్ష్మి కళ్యాణ మండపం పరిసర ప్రాంతాం లోని వినియోగదారులకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు డి టి ఆర్ ఎరెక్షన్ నిర్వహణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు తెలియజేశారు.

## మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఏ ఎల్ పురంలో

**-గ్రామంలో ఎడ్ల పందె నిర్వహించిన కమిటీ వారు**

**-ఎడ్ల పందెంలో గెలిచిన వారికి బహుమతి ప్రధానం చేసిన గ్రామ సర్పంచ్ లోచల సుజాత**





**గొలుగొండ మండలం ఫిబ్రవరి 27మేజర్ న్యూస్**

గొలుగొండ మండలంలో ఏ ఎల్ పురం గ్రామపంచాయతీ లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రామ శివారులో గల నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న గ్రామ సర్పంచ్ శ్రీమతి లోచల సుజాత దంపతులు అలాగే గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె శ్రీ నీలకంఠేశ్వర స్వామిని కోరుకున్నానని తెలియపరిచారు అనంతరం నీలకంఠేశ్వర స్వామి ఆలయ కమిటీ వారు నిర్వహించిన ఎడ్ల పందాలను తిలకించి ఎడ్ల బండ్లపందెంలో గెలిచిన యజమానులకు బహుమతులు ప్రధానం చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పై ఆరా తీసిన ఎంపీ కలిశెట్టి



**బాడంగి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ కు చెందిన శిబిరమును సందర్శించారు ఈ సందర్భంగా ఆయన టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు ను కలిసి ఎన్నికల పోలింగ్ పై ఆరా తీశారు ఎన్నికల పోలింగ్ ప్రశాంతం గా జరుగుతోందని తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు ప్రతి ఒక్కరూ కూడా ఎన్నికల నియమ నిబంధనలు ను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం, సర్పంచులు తెంటు చిరంజీవి రావు, వి పద్మావతి, టిడిపి నాయకులు బి. జగన్నాథం నాయుడుబి. త్రినాధ నాయుడు, పి సత్తిబాబు, ఎల్ ఈశ్వరరావు ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తెర్లాంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం :-

**93.9 శాతం పోలింగ్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:**



తమ ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయులు :- తెర్లా %శీ% ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ తెర్లా%శీ% లో ప్రశాంతంగా నిర్వహించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ నెంబర్ 54.లో జరిగిన పోలింగ్లో మొత్తం 82 మంది ఓటర్లు ఉండగా 77 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 64 మంది మహిళలు 18 మంది ఓటర్లు కాగా 60 మంది పురుషులు 17 మంది మహిళలు కామ ఓటును వినియోగించుకున్నారు. అయితే ఐదుగురు మాత్రం పోలింగ్లో పాల్గొనలేదు. ఎన్నికల సహాయ అధికారి బొబ్బిలి ఆర్డీఓ మోహన్ రావు పర్యవేక్షణలో స్థానిక తాసిల్దార్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై సాగర్ బాబు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి పోలింగ్ ప్రశాంతంగా జరిగే లా చర్యలు తీసుకున్నారు .ఈ ఎన్నికలు నిర్వహించే సిబ్బంది పి.వో ఏపీవో పోలింగ్ పర్సన్ వారితోపాటు వైద్య ఎన్నికల సహాయకులుగా సుమారు 15 మంది సిబ్బంది పాల్గొన్నారు. మొత్తానికి ఎన్నిక సజావుగా సాగినందుకు తెర్లాం మండల ప్రజాప్రతినిధులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్ బాడంగి, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో పోలింగ్ కేంద్రం నెంబర్ 53 లో 61మంది ఓటర్లకు గాను 60 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన పోలింగ్ నిర్దేశించిన సమయానికే మధ్యాహ్నం నాలుగు గంటలకు ప్రశాంతంగా ముగిసింది.

# ఘనంగా నిర్వహించిన లింగోద్భావ కార్యక్రమం



**సారవకోట, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**

సారవకోట మండలం అవలింగ గ్రామంలో ఉన్న శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో లింగోద్భావ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం పైడిశెట్టి సాయి వెంకటరమణమూర్తి దంపతులు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు ప్రతాపు కవితయ్య తెలిపారుప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎలక్షన్ పోలింగ్ సారవకోట, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్: సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు 66 ఉపాధ్యాయ ఓట్లకు గాను 62 మంది పోలింగ్లో పాల్గొన్నట్లు పోలింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు పోలీస్ బందోబస్తు మధ్య పోలింగ్ నిర్వహించారు 94 శాతం పోలింగ్ జరిగిందని తెలిపారు మండల తహసిల్దార్ కే విజయలక్ష్మి స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్ కుమార్ పర్యవేక్షణలో ప్రశాంతగా పోలింగ్ జరిగిందని తెలిపారు.

## ఫారం పాండ్స్‌తో జల సంరక్షణ అధిక పంట దిగుబడి

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



బాడంగి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:

వ్యవసాయానికి సంబంధించిన నీటి కుంటలను నిర్మించుకోవడం వలన జల సంరక్షణ జరిగి అధిక పంట దిగుబడి వస్తుందని తద్వారా రైతులందరికీ ఆర్థికంగా లాభం చేకూరుతుందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు గురువారం ఆయన పూడి వలస, డొంకిని వలస గ్రామాల్లో ఉపాధి హామీ పథకం లో బాగంగా నిర్వహిస్తున్న (9ఐ9) ఫారం పాండ్స్ పనులు ను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 2024-2025 ఆర్థిక సంవత్సరం కి మొదట విడత 45, రెండవ విడత 15 ఫారం పాండ్స్ సాక్షన్ చేయటం జరిగిందని. ప్రస్తుతం 45 ఫారం పాండ్స్ గ్రౌండింగ్ చేయటం జరిగిందని పెండింగ్ ఫారం పాండ్స్ పిన్నవలస మరియు బాడంగి గ్రామ పంచాయతీలలో వున్నాయని కావున ఆ లబ్ధి దారులు త్వరితగతిన ఫారం పాండ్స్ పనులు ప్రారంభించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు పాటుగా సాంకేతిక సహాయకులు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



ఆమదాలవలస, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్

ఆమదాలవలస పట్టణంలో ఉన్న 33/11 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిదిలో మెట్టెక్కివలస టౌన్ -2 ఫీడర్, సరుబుజ్జిలి మండల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల రొట్టవలస ఫీడర్ల పరిధిలో మరమ్మత్తులు, చెట్టుకొమ్మలు తొలగింపులు పనుల వలన శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఈఈ పైడి యోగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యుత్ సరఫరా అంతరాయం వలన మెట్టెక్కివలస ఫీడర్ పరిధిలో ఉన్న మెట్టెక్కివలస, అమ్మానగర్, కుప్పిలి వారి వీధి, ఊసవానిపేట, అల్మాజీపేట పంపు హౌస్ తదితర ప్రాంతాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. రొట్టవలస ఫీడర్ పరిధిలోగల మర్రిపాడు, కొత్తకోట, షలంత్రి, కొండ్రగూడ, వెన్నెల వలస, చిగురు వలస, సుభద్రాపురం, రొట్ట వలస, కొండవలస, రావివలస, పాలవలస, వెంకటాపురం, పెద్దపాలెం, చిన్న పాలెం, పురుషోత్తపురం, అల్మాజీపేట గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని సూచించారు.

## తిరుమల సన్నిధిలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్



ఆమదాలవలస, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ తన కుటుంబంతో సహా గురువారం శ్రీవారి సన్నిధిలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆయనతోపాటు మాజీ ఎంపీపీ తమ్మినేని భారతమ్మ, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత వీఐపీ బ్రేక్ సమయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని దర్శించుకొని, పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు పర్యవేక్షిస్తున్న ఎంపీ కలిశెట్టి

రణస్థలం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :

ఉత్తరాంధ్ర లో శుక్రవారం జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పర్యవేక్షణలో భాగంగా ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలో జడ్పీహెచ్ హై స్కూల్ లొ విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పర్యవేక్షణలో కూటమి ముఖ్య నాయకులుతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను ఎన్ డి ఏ కూటమి పార్టీ ఏజెంట్లను అడిగి తెలుసుకున్నారు, కూటమి అభ్యర్థి గా శ్రీ పాకలపాటి రఘు వర్మ గారు బరిలో ఉన్నారు.



### శంబర పోలమాంబ ఐదో వారం

## ఆదాయం రూ.5.16 లక్షలు

### ఆలయ ఈవో వివిఎస్ నారాయణ వెల్లడి

మక్కువ , ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్



ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరలో భాగంగా ఐదో వారం ఆదాయం ఐదు లక్షల ,16 వేల , 96 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ వెల్లడించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఐదవ మంగళవారం ఆదాయం లక్ష ,31 వేల , 157 రూపాయలు తగ్గినట్టు ఆయన సందర్భంగా తెలిపారు. ఈ మేరకు శీఘ్ర దర్శనం వంద రూపాయలు టికెట్ ద్వారా గత ఏడాది రెండు లక్షల, 49 వేల , 900 రూపాయలు ఆదాయం రాగ , ఈ ఏడాది ఒక లక్ష 79 వేల , 600 రూపాయలు ఆదాయం వచ్చింది. ప్రత్యేక దర్శనం 20 రూపాయల టికెట్ ద్వారా గత ఏడాది 95 వేల , 520 రూపాయలు ఆదాయం రాగ, ఈ ఏడాది 61 వేల , 320 రూపాయలు ఆదాయం వచ్చింది. కేశఖండన 40 రూపాయల టికెట్ ద్వారా గత ఏడాది నాలుగు వేల , 440 రూపాయలు ఆదాయం రాగా , ఈ ఏడాది ఐదు వేల , 480 రూపాయలు ఆదాయం వచ్చింది. మహా అన్నదానం నకు విరాళాలుగా గత ఏడాది లక్ష ముప్పై మూడు వేల , 303 రూపాయలు ఆదాయం రాగ , ఈ ఏడాది 97 వేల , 86 రూపాయలు విరాళాలు అందాయి. లడ్డు ప్రసాదం 15 రూపాయలు అమ్మకాల ద్వారా గత ఏడాది లక్ష పదివేల 40 రూపాయలు ఆదాయము రాగా , ఈ ఏడాది లక్ష , ఎనిమిది వేల, 840 ఆదాయం వచ్చింది. పులిహోర ప్రసాదం 10 రూపాయలు అమ్మకాలు ద్వారా గత ఏడాది 54 వేల 54 రూపాయలు ఆదాయము రాగా , ఈ ఏడాది 64 వేల 770 రూపాయలు ఆదాయం వచ్చింది. వెరసి గత ఏడాది ఆరు లక్షల, 47 వేల , 253 ఆదాయం రాగ , ఈ ఏడాది ఐదు లక్షల , 16 వేల 96 రూపాయల ఆదాయం వచ్చింది. దీంతో గత ఏడాది కంటే ఏడాది లక్ష , 31 వేల 157 రూపాయలు ఆదాయం తగ్గింది.

## మక్కువలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

### మక్కువలో 98.2 శాతం ఓటు పోలింగ్



మక్కువ , ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:-

సాలూరు నియోజకవర్గ పరిధిలో గల మక్కువ మండలంలో గురువారం నాడు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 55 మంది పట్టభద్రులు ఓట్లు కలిగి ఉండగా.. మధ్యాహ్నం మధ్యాహ్నం సమయానికి 54 ఓట్లు పోలై 98.2 శాతం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియకు మక్కువ ఎస్ఐ ఎం వెంకటరమణ తమ సిబ్బందితో భద్రత ఏర్పాటు చేపడంతో ఎన్నికల్లో ఏ విధమైన అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరగడం విశేషం. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆయా మద్దతు దారులు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసుకొని తమ అభ్యర్థి గెలుపునకు సహకరించాలని కోరడం విశేషం. ఇందులో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా కూటమి ప్రభుత్వం బలపరిచిన పాకలపాటి రఘువర్మ కు తమ మొదట ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రుల ఓటర్ల ను కోరడం జరిగింది.



## స్ట్రాంగ్ రూమ్ కు చేరుకున్న పోలింగ్ సామాగ్రి

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆయా జిల్లాల నుంచి ఎన్నికల సామాగ్రి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కు చేరుకున్నాయి. బ్యాలెట్ యూనిట్లను అధికారులు దగ్గరుండి తీసుకురాగా స్థానిక అధికారులు పరిశీలించి స్వీకరించారు. ప్రక్రియను సహాయక రిటర్నింగ్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ పర్యవేక్షించారు.

## హర హర మహాదేవునికి నీరాజనం

పెందుర్తి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్



కైలాసనాథుడైన భోళాశంకరుని నామస్మరణతో పురుషోత్తపురంలోని శ్రీ విజయ గణపతి వేదిక మార్మోగింది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని కంఫర్ట్ హోమ్స్ ప్రాంగణంలోని ఆధ్యాత్మిక వేదిక వద్ద వేకువ జాము నుంచి పంచామృతా భిషేకాలు, విశేష పూజలు, అర్చనలు వైదిక స్వాములు నిర్వహించారు. ఆలయ పూజా కమిటీ నేతృత్వంలో కార్యక్రమం సజావుగా సాగేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా విశేష ద్రవ్యములతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నివాసిత భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా నిర్వహించారు. పరమ శివునికి తమ స్వహస్తాలతో అభిషేకం చేసే అరుదైన అవకాశాన్ని పొందడం తమ అదృష్టంగా భావించారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

పూసపాటిరేగ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:



పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి.. ఈ ఎన్నికల్లో మొత్తం 30 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 30 మంది కూడా ఓటు హక్కును ఉపాధ్యాయులు వినియోగించు కోవడంతో శత శాతం ఓటు హక్కులను వినియోగించుకున్నట్లు అయింది. ఉద యం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక లు మధ్యాహ్నం 12:30 కే 30 మంది ఉపాధ్యాయులు కూడా ఓటు హక్కులను వినియోగించుకున్నారు. ఎన్నికల సారాలని పరిశీలించేందుకు ఎన్నికల పరిశీలకులు జమదగ్ని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ఓట్లు వేసిన బాక్స్ కు సీల్డ్ వేసి పోలీసుల సమక్షంలో విజయనగరం ఆర్డీవో కార్యాలయానికి తరలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు..

## శత శాతం పోలింగ్ నమోదు కావడంతో కూటమి నాయకుల్లో హర్షాతిరేకాలు

పూసపాటిరేగ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూసపాటిరేగ మండలా నికి చెందిన ఉపాధ్యా యులు శత శాతం ఓటు హక్కును వినియో గించుకోవడంపై తెదేపా, జన సేనకు చెందిన కూటమి నాయ కులు హర్షత్ రేఖాల వ్యక్తం చేస్తున్నారు. పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ని కల్లో 30 మంది ఉపాధ్యాయులు కూడా మధ్యాహ్నం 12:30 గంటలకే పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న ఉపాధ్యాయులు 20 మందికి పైగా తెదేపా కూటమి ప్రభుత్వం బలపరిచిన రఘువర్మ రాజుకే పడతాయన్న ఆశాభావాన్ని నాయకులు వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర తెదేపా ఎన్నికల పరిశీలకులుగా నజీర్ ఓటింగ్ సరాలని అడిగి తెలుసుకున్నారు. తెదేపా, జనసేనకు చెందిన నాయకులూ కూడా ఉపాధ్యాయుల్లో సింహభాగం కూటమి ప్రభుత్వం బలపరిచిన రఘువరన్మరాజుకే మొదటి ప్రాధాన్యత ఓటును వేసి ఉపాధ్యాయులు తమ మద్దతును తెలిపారంటూ కూటమి నాయకులు విజయ దరహాసంతో పునీతమయ్యారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు విక్రమ్ జగన్నాథం, పతివాడ అప్పలనాయుడు, దంగా భూలోక, ఇజ్రాతు ఈశ్వర రావు, పిన్నింటి శ్రీనివాసరావు, సీత నాయుడు, కిషోర్, జనసేన మండల కన్వీనర్ జలపారి శివ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో 2024 స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభం

### -నగర ప్రజల అభిప్రాయం ముఖ్య భూమిక : జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్



మహా విశాఖ నగరంలో జీవీఎంసీ పరిధిలో 2024 సంవత్సరంనకు సంబంధించి స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభమైందని, విశాఖ నగర ప్రథమ స్థానం లక్ష్యంగా జీవీఎంసీ యంత్రాంగం కృషి చేస్తుందని, విశాఖ నగర ప్రజల అభిప్రాయ సేకరణ ముఖ్య భూమికని, అందుకు విశాఖ నగర ప్రజలు తమ అమూల్యమైన అభిప్రాయాలను స్వచ్ఛ సర్వేక్షన్ లో తెలియపరచాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ గురువారం పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే విశాఖ నగరంలో 2024 సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షన్ ప్రారంభమైందని, అందుకు సంబంధించి విశాఖ నగరంలో నిత్యం ప్రతి ఇంటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ, తరలింపు, రోడ్లు, కాలువల పరిశుభ్రత, మార్కెట్లు, బజార్లు, పార్కులు,ఉద్యానవనాలు, ఇతర బహిరంగ ప్రదేశాలలో అధికారుల పరిశుభ్రతా నిర్వహణ, రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ (ఆర్.ఆర్.ఆర్) కేంద్రాలు వాటి వినియోగం గురించి ప్రజలకు అవగాహన, పబ్లిక్ టాయిలెట్లు పరిశుభ్రత, వాటి నిర్వహణ, పారిశుద్ధ్య పనుల ఫిర్యాదులపై అధికారుల స్పందన, పనితీరుపై ప్రజల సంతృప్తి తదితర అంశాలపై విశాఖలో స్వచ్ఛ సర్వేక్షన్ కొరకు పలు ప్రశ్నలకు గానూ ప్రజల నుండి ప్రజా అభిప్రాయ సేకరణ ప్రారంభమైందన్నారు. ఆయా ప్రశ్నలపై ప్రజాభిప్రాయ సేకరణ స్వచ్ఛ సర్వేక్షన్ బృందం నేరుగా ముఖాముఖిగా, అలాగే స్వచ్ఛత యాప్, వెబ్సైట్ లింకు ద్వారా సేకరిస్తుందన్నారు. ఇప్పటికే విశాఖ నగరం దేశం లోనే పరిశుభ్ర నగరంగా 4వ స్థానాన్ని పొంది ఉన్నదని, విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి దిశగా తీర్చిదిద్దుటకు జీవీఎంసీ యంత్రాంగం నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దుతుంద న్నారు. విశాఖ నగర అభివృద్ధి దృష్ట్యా నగర ప్రజలు ఈ ప్రశ్నలకు స్వచ్ఛ సర్వేక్షన్ బృందం నేరుగా ముఖాముఖిగా మీ వద్దకు వచ్చినప్పుడు అలాగే స్వయంగా మీరే ఈ https://sbmurban.org/feedback లింకు నందు గాని లేదా Swachata MoHUA యాప్ ద్వారా గాని మీ ఫోన్లో OTP (ఒన్ టైమ్ పాస్ వర్డ్)ను నమోదు చేసి తమ అమూల్యమైన అభిప్రాయాలను తెలిపి విశాఖ నగర అభివృద్ధికి, విశాఖ నగరం దేశంలోనే ప్రథమ స్థానం లక్ష్యసాధనకు సహకరించాలని అదనపు కమిషనర్ కోరారు. ఈ విషయమై ప్రజల అవగాహన కొరకు వార్డు కార్యదర్శులు అన్ని సచివాలయాల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తున్నారని, వారి సేవలను నగర ప్రజలు వినియోగించుకుంటూ స్వచ్ఛ విశాఖ లక్ష్యసాధనకు సహకరించాలని అదనపు కమిషనర్ విశాఖ నగర ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## 'పాతపట్నం'లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



కొత్తూరు, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్

పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఈ నియోజకవర్గం పరిధిలో గల ఐదు మండలాల్లో 569 ఓట్లు నమోదు కాగా పోలింగ్ ముగిసే సమయానికి 538 మండి తమ ఓటు హక్కు వినియోగించు కొనగా నియోజకవర్గం మొత్తం మీద 94 శాతం మంది నమోదైంది. నియో జకవర్గం పరిధిలో గల యల్ యన్ పేట మండలంలో శతశాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. 27 మందికి 27గురు తమ ఓటు హక్కు వినియోగిం చుకొన్నారు. కొత్తూరు మండలం లో 103 మందికి 96, హిరమండ లంలో 70 మందికి 63, పాతప ట్నంలో 270 మందికి 259, మెలియాపుట్టి మండలంలో 99 మంది కి 93 మంది తమ ఓటు హక్కు వినియోగించు కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలంలో 44 మందికి 42 మంది తమ ఓటు హక్కు వినియోగించు కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకే 90శాతం పోలింగ్ నమోదైంది. ఈ సారి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయ సంఘాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం నిర్వహించాయి. ఏపిటియఫ్ తరపున పోటీ చేస్తున్న పాలకపాటి రఘువర్మకు తెలుగుదేశం పార్టీ మద్దత్తు ప్రకటించడంతో ప్రచారం నుండి పోలింగ్ రోజు వరకు దేశం నేతలు శిబిరం లో ప్రముఖంగా పనిచేశారు. కొత్తూరు మండల కేంద్రం దేశం నేతలు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు, ఆగతముడి అరుణ్ కుమార్, మాతల గాంధీ, గెడ్డవలస కమలాకరరావు, కోయిలాపు సంజీవరావు తదితర నాయకులు పాల్గొన్నారు.అదే విధంగా పిడియఫ్ అభ్యర్థి తరుపున యూటీయఫ్ నేతలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు పిడియఫ్ అభ్యర్థి శిబిరం ఉన్నారు. పి ఆర్ టి యు తరుపున పోటీ చేస్తున్న గాదె శ్రీనివాసుల నాయుడు మద్దత్తు ఆ సంఘం ప్రతినిధులు దగ్గరవుండి ఓటింగ్ చేయిం చడం కన్పిం చింది. పాలక పాటికి మద్దతుగా ఇస్తున్న దేశం శిబిరానికి పాత పట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సంద ర్శించి ఓటింగ్ సరళని పరిశీ లించారు. పోలింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత అదే శిబిరానికి భారతీ య జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు తన అనుచరులతో వచ్చి పోలింగ్ సరళిని పరిశీలించారు. శిబిరంలో ఉన్న ఉపాధ్యాయులతో పోలింగ్ వివరాలు అడిగి తెలుసు కొన్నారు. ఆతర్వాత పిడియఫ్ అభ్యర్థి శిబిరానికి వెళ్లి వారితో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్ నుండి పోలింగ్ వరకు అన్ని ఉపాధ్యాయ సంఘాలు, కొన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొనగా, కొన్ని పరోక్షంగా పనిచేయడం విశేషం.

